APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 15 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 304 | పేజీలు : 12 | వెల : 5/-



ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఎంపిక

2లో

# అభివృద్ధి పనులకు అనుమతులివ్వండి!

- కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- కేంద్రమంత్రులను కలిసిన తెలంగాణ ముఖ్యమంత్రి
- వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ
- కాకతీయ సంస్కృతికి అద్దం పట్టేలా వరంగల్ విమానాశ్రయం నిర్మించాలని సూచన
- ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు భూమి సేకరిస్తామని వెల్లడి
- ట్రిపుల్ ఆర్ పనులు ప్రారంభించేలా చూడాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

తెలంగాణలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగం పనులు, వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు, ఇతరత్రా అభివృద్ధి పనులపై కేంద్రమంత్రులు సీఎం కలుసుకున్నారు. ఆయా పనుల వివరాలను మంత్రులకు వివరించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర క్యాబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుందుని, నిర్మాణ వ్యయం తగ్గుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్-విజయవాడల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను బందరు పోర్ట్‌కు సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు. మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల



వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు ఆరు వరుసల ప్రత్యామ్నాయ రహదారికి అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణ తాము చేపడతామని సీఎం తెలిపారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఎయిర్‌పోర్టులు..**

తెలంగాణ లో నిర్మించనున్న వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో

మిగతా 2వ పేజీలో...



## ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయండి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా అందజేసిన ఎన్యూరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేసి బిఎల్‌ఒలకు వెంటనే అందజేసి మీ యొక్క ఆమూల్యమైన ఓటుహక్కును కాపాడుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. బిఎల్‌ఒలు అందజేసిన ఫారాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పూరించి, ఫోటోలను అతికించి బిఎల్‌ఒలకు అందించాలని సిఇఒ కోరారు. ఎన్యూమరేషన్ ఫారంలో తప్పనిసరిగా ఓటర్ సంతకం, తేదీతో పాటు బిఎల్‌ఒల సంతకం ఉండేలా చూసుకోవాలని సూచించారు. బిఎల్‌ఒలు ఓటర్లకు అందజేసిన రెండు ఎన్యూమరేషన్ ఫారాల్లో ఒకటి బిఎల్‌ఒలకు ఇవ్వాలని, మరొకటి ఓటర్ భద్రపరుచుకోవాలని పేర్కొన్నారు. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్‌ఒలకు ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటర్

మిగతా 2వ పేజీలో...



## రక్తం చిందిస్తే వానలు పడతాయన్న వ్యాఖ్యలు బాధాకరం

- సిఎం రేవంత్ రెడ్డిపై వెంటనే కేసు పెట్టాలి
- డిజిపిని కోరిన బిఆర్‌ఎస్ నేత ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రక్తం చిందిస్తే వానలు బాగా వస్తాయని, పంటలు పండుతాయని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను కోరారు. మన పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఏమాత్రం ప్రొఫెషనలిజం మిగిలి ఉన్నా వెంటనే సుమోటోగా స్వీకరించి, రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయమని పోలీసులకు ఆదేశించాలని కోరారు. పరిస్థితి చేయి

మిగతా 2వ పేజీలో...

## ట్రైబల్ ఏరియా హాస్పిటళ్ల అభివృద్ధి

- ఆస్పత్రుల్లో అభివృద్ధికి కొత్త పాలసీతో ముందుకెళ్తున్నాం
- ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష

**హైదరాబాద్, నీలగిరివార్త :**

భద్రాద్రి కొత్తగూడెం సహా, రాష్ట్రంలోని అన్ని ట్రైబల్ ఏరియాల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధికి కొత్త పాలసీని తీసుకొస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఐటీడీఏల పరిధిలో ఉన్న అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో, దశలవారీగా సీటీ స్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో జనాభా ప్రాతి



పదికన కాకుండా, ప్రజలకు సమీపంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా దూరాన్ని బట్టి హాస్పిటళ్లను అభివృద్ధి చేస్తామని, అవసరమైన చోట కొత్త సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలను మంజూరు చేస్తామన్నారు. అవసరాన్ని బట్టి ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా హాస్పిటళ్లలను అప్‌గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ మేరకు కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సెక్రటేరియట్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనుకయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్

మిగతా 2వ పేజీలో...



## ఆషాఢ బోనాలకు భారీగా ఏర్పాట్లు

- భక్తులకు ఇబ్బంది లేకుండా భద్రతా చర్యలు
- నగర పోలీస్‌లతో సీపీ సజ్జనార్ సమీక్ష

2లో



## విద్యాసంస్థల్లో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు

- పాఠశాల యాజమాన్యాలకు భద్రతపై అవగాహన
- విపత్తు సంసిద్ధతపై తెలియచేసిన అగ్నిమాపక శాఖ

2లో

## నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా

- రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాలు
- ఎర్రవల్లి వద్ద రూ.155 కోట్లతో ఉప కేంద్రం నిర్మాణం
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :**

నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం వడ్డేపల్లి మండలం శాంతినగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్‌లో వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర అతిధులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు, మొక్కలతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జులేకల్ గ్రామానికి రోడ్డు మార్గంలో



చేరుకొని అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కెవి ఉప కేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రం వద్ద రూ.155 కోట్ల నిధులతో 220/132/33 కెవి ఉపకేంద్రం నిర్మాణానికి కూడా ఇక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు

మిగతా 2వ పేజీలో...



## వైసిపి నేత ముద్రగడ కన్నుమూత

- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి
- ఉమ్మడి ఏపీలో 4 సార్లు ఎమ్మెల్యేగా, 2 సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగా పని చేశారు
- కాపు ఉద్యమ నేతగా ముద్రగడకు మంచి గుర్తింపు
- 1978లో తొలిసారి జనతా పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపు
- 1982లో టీడీపీలో చేరిక

2లో

## వచ్చే ఏడాది పోలవరం పూర్తి కావాల్సిందే

- పర్యాటకంగా పోలవరం ప్రాంతం అభివృద్ధి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు

**అమరావతి, నీలగివార్త :**

వచ్చే ఏడాది నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలని, అందుకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పర్యాటక అభివృద్ధిపై తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు సహా పరిసర ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధిపై ఇరిగేషన్ శాఖ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో ఆయన కీలకంగా చర్చించారు. ఈ మేరకు ప్రాజెక్టు పనులకు అనుబం



ధంగా పర్యాటక పనులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పోలవరం నుంచి ఎగువన ఉన్న భద్రాచలం సమీపం వరకు పర్యాటక అభివృద్ధిపై అధికారులతో కీలక చర్చ జరిపారు. ఏపీ పరిధిలో గోదావరి నదికి, ప్రాజెక్టుకు ఇరువైపులా పర్యాటక అభివృద్ధిపై దిశానిర్దేశర చేశారు. సమృద్ధిగా నీటి వనరులు,

మిగతా 2వ పేజీలో...

## మెట్ట పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన
- ఎల్‌నినో పరిస్థితులకనుగుణంగా పంటల ప్రణాళిక

**హైదరాబాద్, నీలగిరివార్త :**

'రైతు నేస్తం' కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ ఏడాది తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదవుతోందన్నారు. దీంతో కృష్ణా, గోదావరి ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సరైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, భారత వాతావరణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని చెప్పారు. వర్షపాతం తక్కువగా ఉన్నందున జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగుచేయాలని మంత్రి సూచించారు. అలాగే శాస్త్రవేత్తలు సూచించిన



మిగతా 2వ పేజీలో...

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఎంపిక

**కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవియాకు మంత్రుల కృతజ్ఞతలు**



**హైదరాబాద్, నీలగిరివార్త:** 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణను ఎంపిక చేసినందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు / క్రీడల శాఖ మంత్రి మన్సుక్ మాండవియాను రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిలు కలిసి ధన్యవాదములు తెలిపారు. 2026లో నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణను ప్రకటించిన అనంతరం హైదరాబాద్ కు వచ్చిన కేంద్రమంత్రి మన్సుక్ మాండవియను మంత్రి వాకిటి శ్రీహరి కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కేంద్రం ప్రోత్సాహంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను క్రీడారంగంలో అగ్రగామిగా నిలుపుతామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేసారు.

## పంజాబ్‌లో ప్రైవేట్ స్కూళ్లకు షాక్

**పెంచిన ఫీజులను వాపస్ చేయాలని సర్కార్ హుకుం**

**చండీఘడ్, నీలగిరివార్త డెస్క్:** పంజాబ్‌లోని ప్రైవేట్ స్కూళ్లకు అక్కడి ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. గత మూడేళ్లుగా రాష్ట్రంలో ఏటా 5 శాతానికి పైగా ఫీజులు పెంచిన ప్రైవేట్ పాఠశాలలు.. ఆ అదనపు మొత్తాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి చెల్లించాలని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు గత నాలుగేళ్ల ఫీజు రికార్డులను పది రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. ఆ సమాచారాన్ని విద్యాశాఖ పోర్టల్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఫీజు చెల్లించలేదని మానసిక వేధింపుల కారణంగా ఇటీవల అమృత్‌సర్‌లో 17ఏళ్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనను భగవంత్‌మాన్ ప్రస్తావించారు. ఈ ఘటన తర్వాత, అధిక ఫీజుల పెంపుపై తల్లిదండ్రుల నుంచి అనేక ఫిర్యాదులు అందాయన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రైవేట్ పాఠశాలల (ఖసతిలజీబి +ఖఇఱశీఅఏబె)పై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఆర్డినెన్స్‌ను కోర్టులో సవాలు చేసినా తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని.. ఈ విషయంలో వెనుకడుగు వేసేదే లేదని స్పష్టం చేశారు. కొత్త ఆర్డినెన్స్ ప్రకారం.. ప్రైవేట్ పాఠశాలలు వార్షిక ఫీజులను 5శాతానికి మించి పెంచకూడదు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై రూ.50వేల నుంచి రూ.1 లక్షవరకు జరిమానా విధింపు, గుర్తింపు రద్దు వంటి చర్యలు తీసుకోనున్నారు. ఈ నిర్ణయం ద్వారా పంజాబ్‌లోని 32లక్షలకు పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రయోజనం పొందుతారని అంచనా.

## వైసిపి నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

**చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి**



**కాకినాడ, నీలగిరివార్త:** వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి(73) మృతిచెందారు. అనారోగ్య సమస్యలతో చికిత్సపొందుతూ మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. కిడ్నీ సమస్యలతో గత నెల 16న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చేరారు. అప్పటి నుంచి అక్కడ ముద్రగడకి చికిత్స జరుగుతోంది. అయితే సాయంత్రం పరిస్థితి విషమించడంతో ముద్రగడ పద్మనాభం ప్రాణాలు కోల్పోయారు. ముద్రగడ స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి. 1953 జనవరి 22న ఆయన జన్మించారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తన జీవిత కాలంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగానూ ఆయన పని చేశారు. ముఖ్యంగా కాపు ఉద్యమ నేతగా ఆయనకు మంచి గుర్తింపు లభించింది. తండ్రి మరణానంతరం 1977లో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జనతా పార్టీ తరఫున ప్రత్తిపాడు నుంచి విజయం సాధించారు. 1982లో తెదేపాలో చేరిన ముద్రగడ.. 1983, 1985, 1989 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. అనంతరం ఆ పదవితో పాటు తెదేపాకు రాజీనామా చేశారు. ప్రజారక్షణ సమితి, తెలుగునాడు పార్టీలను ముద్రగడ పద్మనాభం స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా గెలుపొందారు. కాపు ఉద్యమ నేతగా గుర్తింపు పొందిన ఆయన.. ఆ సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం దీక్ష చేశారు. 2016లో తునిలో కాపు ఐక్య గర్జన సభ నిర్వహించారు.

## ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయండి

.. మొదటిపేజీ తరువాయి



జాబితాలో ఓటరు పేరు నమోదు అవుతుందని స్పష్టం చేశారు. 2002 ఓటరు జాబితాలో ఓటర్ వివరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా నింపాలని, ఒకవేళ అటువంటి వివరాలు లేకపోయిన ప్రస్తుత వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాలను నింపి బిఎల్ఒలకు అందజేయాలన్నారు. రాష్ట్రంలోని మొత్తం3,38,26,448 మంది ఓటర్లలో ఇప్పటివరకు 1,66,70,610 మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించారు. సర్ ప్రక్రియ జూన్ 25 నాడు ప్రారంభమైందని, మరో పది రోజుల్లో ఈ ప్రక్రియ ముగుస్తుందని, ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే బిఎల్ఒలకు అందజేయాలని సూచించారు.

## వచ్చే ఏడాది పోలవరం పూర్తి కావాల్సిందే

.. మొదటిపేజీ తరువాయి



పచ్చని కొండలు, అటవీ ప్రాంతాలతో పోలవరం మంచి పర్యాటక కేంద్రంగా నిలిచే అవకాశం ఉందని అధికారులకు సీఎం తెలిపారు. పలు ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా పర్యాటక రంగంలోనూ పోలవరం ఖ్యాతిని చాటేలా ప్రణాళిక ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా రివర్‌ఫ్రంట్ టూరిజం, అడ్వెంచర్ టూరిజానికి ఈ ప్రాంతం అత్యంత అనుకూలమని నిప్పాన్ కోయి ఇండియా సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ముఖ్యంగా వాటర్ స్పోర్ట్స్‌కు సమృద్ధిగా ఉన్న అవకాశాలను ఆయనకు వివరించారు. అనంతరం కేబుల్-స్టేడ్ బ్రిడ్జి డిజైన్, స్పిల్‌వే బ్యూటిఫికేషన్‌తో పాటు మాస్టర్ ప్లాన్‌పై ఆ సంస్థ ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే పోలవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధిపై కీలక విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు.

## చైనాను వణికిస్తున్న టైఫూన్ బావి

**వరదనీటిలో కార్లు కొట్టుకుపోయిన దృశ్యాలు**



**బీజింగ్, నీలగిరివార్త డెస్క్:** చైనాను టైఫూన్ బావి వణికిస్తోంది. భారీ వర్షాలతో.. రహదారులు జలమయంగా మారాయి. లియావోనింగ్ ప్రావిన్స్‌లో 2,60,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరదనీటిలో కార్లు బొమ్మల్లా కొట్టుకుపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మంగళవారం కూడా భారీ వర్షాలకు అవకాశం ఉందని చైనా జాతీయ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. 13 రోజుల క్రితం పసిఫిక్ సముద్రంలో ఏర్పడిన ఈ టైఫూన్ ఫ్రాన్స్ దేశమంతా విస్తరిస్తున్నా కలిగి ఉంది. దీని ప్రభావం జపాన్, తైవాన్, ఫిలిప్పీన్స్, ఉత్తర కొరియాలోనూ కనిపిస్తోంది.

# విద్యాసంస్థల్లో అగ్నిప్రమాదాల నివారణ చర్యలు

**పాఠశాల యాజమాన్యాలకు భద్రతపై అవగాహన.. విపత్తు సంసిద్ధతపై తెలియచేసిన అగ్నిమాపక శాఖ**

**హైదరాబాద్, నీలగిరివార్త:** విద్యాసంస్థల్లో అగ్నిమాపక, ప్రాణ భద్రతను మరింత మెరుగుపరిచే నిరంతర ప్రయత్నాల్లో భాగంగా తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర సేవలు / సివిల్ డిఫెన్స్ శాఖ, బేసిక్ ఎలిమెంట్స్ సంస్థ సహకారంతో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పాఠశాల యాజమాన్యాల కోసం అగ్నిమాపక భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమాన్ని తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర సేవలు / సివిల్ డిఫెన్స్ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, ఐపీఎస్ ప్రారంభించారు. బేసిక్ ఎలిమెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ప్రసాద్ నిష్కాల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలకు చెందిన 500 మందికి పైగా పాఠశాల యజమానులు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు, సీనియర్ అడ్మినిస్ట్రేటర్లు పాల్గొన్నారు. ఖలో మాట్లాడిన డైరెక్టర్ జనరల్, అగ్నిమాపక భద్రత అనేది కేవలం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాదని, ప్రతి చిన్నారిని తమకు అప్పగించిన విద్యాసంస్థలపై ఉన్న నైతిక బాధ్యత అని అన్నారు. పాఠశాల యాజమాన్యాలు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడం, అగ్నిమాపక రక్షణ వ్యవస్థలను సక్రమంగా నిర్వహించడం, మాక్ డ్రిల్స్ నిర్వహించడం, విద్యార్థులు, సిబ్బందిలో నిరంతరం అవగాహన కల్పించడం ద్వారా అగ్నిమాపక భద్రతను పాఠశాల పరిపాలనలో అంతర్భాగంగా మార్చాలని సూచించారు. అంశం తీవ్రతను వివరించేందుకు దేశంలోని పలు పాఠశాలలు, విద్యార్థుల వసతి గృహాల్లో జరిగిన ప్రధాన అగ్నిప్రమాదాల కేసు అధ్యయనాలను డైరెక్టర్ జనరల్ వివరించారు. నిర్లక్ష్యం, సరిపడని అగ్నిమాపక భద్రత చర్యలు, అత్యవసర పరిస్థితులకు సరైన సంసిద్ధత లేకపోవడం వల్ల చిన్నారుల ప్రాణనష్టం సంభవించిన తీరును ఈ ప్రదర్శన స్పష్టంగా చూపించిందన్నారు. దీంతో ప్రమాదాల నివారణ, ముందస్తు సంసిద్ధత, అగ్నిమాపక భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించడం ఎంత ముఖ్యమో నొక్కి చెప్పారు.



## ఆషాఢ బోనాలకు భారీగా ఏర్పాట్లు

- భక్తులకు ఇబ్బంది లేకుండా భద్రతా చర్యలు
- నగర పోలీస్ అధికారులతో సజ్జనార్ సమీక్ష



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఆషాఢ బోనాల ఉత్సవాలు శాంతియుతంగా, వైభవంగా నిర్వహించడమే లక్ష్యమని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ బోనాలు.. మొదటి 15 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం బంజారా హిల్స్‌లోని టీజీఐసీసీసీలో ఆషాఢ బోనాలపై ఆ శాఖ అధికారులతో సజ్జనార్ సమీక్ష నిర్వహించారు. ఈ బోనాలకు పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జూలై 16 నుంచి ఆగస్టు 13వ తేదీ వరకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గోల్కొండ, బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ ఆలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. టాస్క్‌ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సిటీ ఆర్మ్‌డ్, రిజర్వ్ క్విక్ రియాక్షన్ టీమ్స్ భారీగా మోహరిస్తున్నట్లు వివరించారు. భక్తులకు సమాచారం కోసం ఆలయాల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ వివరించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని.. అందుకోసం షీటీమ్స్‌తో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈవ్ టీజింగ్, గొలుసు దొంగతనాలు, మొబైల్ స్నాచింగ్, జేబుదొంగలపై ఉక్కుపాదం మోపనున్నట్లు చెప్పారు. గత బోనాల్లో 644 మంది ఆకతాయిలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఆయన గుర్తు చేశారు. బోనాల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, ఘటాల ఊరేగింపులకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని నగర సీపీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులకు అనుమతులివ్వండి!

.. మొదటిపేజీ తరువాయి

నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వరంగల్ నగరానికి రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమై ఉండటంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమలు ఉన్నాయని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం తెలియజేశారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దంపట్టేలా డిజైన్లు ఉండాలని భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణశాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయం నిర్మించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. రెండు ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూమిని సేకరించి అందజేస్తామని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు.



**దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలు కీలక పాత్ర**

కేంద్రమంత్రులతో భేటీ అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు. దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలుకీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలోనూ విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, అభివృద్ధికి తాము పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ అంశాల్లో తమకుసహకరిస్తుందని, ఎక్కడైనా సమస్యలుంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏవైనా సమాచార లోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీకి వస్తున్నామని, దానిపైనా రాజకీయంగా విమర్శలు చేయడం తగదని సీఎం హితవుపలికారు.

# ట్రైబల్ ఏరియా హాస్పిటళ్ల అభివృద్ధి

.. మొదటిపేజీ తరువాయి

డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఈ రెండున్నర సంవత్సరాల్లో జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సేవలు గణనీయంగా మెరుగయ్యా యన్నారు. జిల్లాలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నారని, హాస్పిటళ్లలో అన్నిరకాల మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్యశాఖ అవేర్‌నెస్ కార్యక్రమాలు కూడా చేపడుతోందన్నారు. కొత్తగూడెం మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంత్రిని కోరారు. ఎంసీహెచ్, జీజీహెచ్ నడుమ డిస్టెన్స్ ఎక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో ఎంసీహెచ్‌కు ప్రత్యేకంగా ఒక ఇంచార్జ్ సూపరింటెండెంట్‌ను నియమించాలన్నారు. కొంత మంది డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూనంనేని కోరారు. జిల్లాలో ప్రతి మండలానికి ఒక అంబులెన్స్, కొత్తగా 4 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేసినందుకుగానూ ఎమ్మెల్యేలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్‌కు అనుబంధంగా అంబులెన్స్‌లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. కొత్తగూడెం జిల్లాలోని ఏరియా హాస్పిటల్స్‌లో సీటీ స్కాన్ యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని పీహెచ్‌సీలలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వాటిని అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. టీచింగ్ హాస్పిటల్, జిల్లా హాస్పిటల్, ఏరియా హాస్పిటళ్లు, సీహెచ్‌సీలలో జనరేటర్లు ఇటీవలే ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, తమది అటవీ ప్రాంతం అయినందున వర్షాల సమయంలో పవర్ కట్ సమస్య ఉంటుందని, ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని పీహెచ్‌సీలలోనూ జనరేటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి దామోదర మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవులు, కొండలు, దూర ప్రాంతాలు, రవాణా సమస్యలు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అడ్డంకులు కాకూడదు అన్నారు. ఈ నేపథ్యంలోనే గత నెలలో ఐటీడీఏ పీవోలతో సమావేశం నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వర్షాకాలంలో గిరిజన ప్రాంతాల్లో మలేరియా, డెంగీ, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. కొత్తగూడెం జిల్లాలోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ మంజూరు చేశామన్నారు. సీహెచ్‌సీలు, ఏరియా హాస్పిటల్స్‌కు అనుబంధంగా అంబులెన్స్‌లను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే 7 డయాలసిస్ సెంటర్లు ఉండగా, కొత్తగా మరో 4 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. కేవలం 20 నిమిషాల ప్రయాణంతో పేషెంట్ డయాలసిస్ సెంటర్‌కు చేరుకునేలా డయాలసిస్ నెట్‌వర్క్‌ను విస్తరించామని తెలిపారు. భద్రాచలం, అశ్వరావుపేట, ఎల్లందు సహా ఏజెన్సీ ప్రాంతాల్లోని అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో సీటీ స్కాన్ సేవలను దశలవారీగా అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేలు కోరినట్టుగా కొత్తగూడెం సహా అటవీ ప్రాంతాల్లో ఉన్న అన్ని పీహెచ్‌సీల్లో జనరేటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పట్వారిగూడెం, అన్నపురెడ్డిపల్లి పీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేస్తామని, గుండుగులపల్లిలో కొత్త సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## రక్తం చిందిస్తే వానలు పడతాయన్న వ్యాఖ్యలు బాధాకరం

.. మొదటిపేజీ తరువాయి

దాటకముందే నివారించాలని విజ్ఞప్తి చేశారు.కేసు నమోదు చేయడంపై చట్టంలో ఎక్కడా ముఖ్యమంత్రికి మినహాయింపు ఇవ్వలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలంటే కేవలం అసెంబ్లీ స్పీకర్‌కు మాత్రమే సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇది రాజకీయ కక్షతో చేస్తున్న ఆరోపణ కానే కాదని స్పష్టం చేశారు. రక్తం చిందిస్తే వానలు బాగా వస్తాయి,పంటలు బాగా పండుతాయని ఏకంగా సీఎం సలహా ఇచ్చారని, ఎవరైనా ఆగంతకుడు వంట పొలాల్లో నిద్రిస్తున్న అమాయక రైతులను చంపి షాబాద్ రాజ్‌కుమార్‌లా వీడియోలను తీస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావుపై ఎవరైనా మిగతా అగ్రనాయకులపై ఆగంతుకులు చేసే పరిస్థితి ఏంటని అడిగారు. ముఖ్యమంత్రి బెల్టుతో కొట్టమన్నారని చెప్పి.. భర్తలు తాగొచ్చి భార్యాపిల్లలను బెల్టులతో కొడితే,కింది ఉద్యోగులను పైఅధికారులు బెల్టుతో కొడితే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. దీనిపై ఒకసారి కూల్‌గా ఆలోచించాలని సూచించారు. బీఆర్ఎస్ అగ్ర నాయకుల మీద పెట్రోల్ పోసి, తాను కూడా పోసుకుంటానని గతంలో గజ్వేల్‌లో నిర్వహించిన ఓ బహిరంగ సభలో కార్యకర్తలను మైనంపల్లి హన్మంతరావు ప్రేరేపించారని ఆర్ఎస్ తెలిపారు. కనీసం ఆయన మీద కూడా కేసు నమోదు చేయకుండా, పీపీ ఒపీనియన్ తీసుకుని ఇది సివిల్ కేసు అని నాటి సిద్దిపేట పోలీస్ కమిషనర్ చెప్పారని గుర్తుచేశారు. దీన్ని ప్రజలు మరిచిపోయారా అన్నారు. సంగారెడ్డిలో శౌర్య పతక విజేత ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌యాదవ్ అంతు చూస్తానన్న జగ్గారెడ్డికి కనీసం నోటీసులు అయినా ఇచ్చారా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. పోస్టింగ్‌లు ఇవాళ ఉంటాయి.. రేపు పోతాయి.. కానీ పోలీసు వ్యవస్థ శాశ్వతమని తెలిపారు. పోలీస్ వ్యవస్థ ప్రతిష్ఠ గురించి, ప్రజలకు జీవించే హక్కు (ఆర్టికల్ 21)గురించి ఆలోచించాలని డీజీపీకి సూచించారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా

.. మొదటిపేజీ తరువాయి



రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మంగళవారం రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు.

## మెట్ట పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి

.. మొదటిపేజీ తరువాయి



విధంగా తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే అధిక దిగుబడి పంట రకాలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఐఐఎంఆర్ డైరెక్టర్ మాట్లాడుతూ కొర్ర, సజ్జ, జొన్న వంటి చిరుధాన్యాల సాగును పెంచాలని రైతులకు సూచించారు. భారత వాతావరణ శాఖ, హైదరాబాద్ సంచాలకురాలుస్టెల్లా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు సాధారణం కంటే 30 నుంచి 35 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. వచ్చే మూడు నెలల్లో కూడా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఎగువ రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా ఉండటంతో కృష్ణా, గోదావరి నదుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. అందువల్ల నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలు సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాల శాఖ డైరెక్టర్ జిల్లాల వారీగా భూగర్భ జలాల పరిస్థితిని వివరించారు. రాబోయే రోజుల్లో నీటి మట్టం మరింత తగ్గే అవకాశం ఉన్నందున వరి, చెరకు వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి . సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, సహకార శాఖ ప్రత్యేక సంచాలకులు రాహుల్ రాజ్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, నీటిపారుదల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ మధుసూదన్ రావు, భూగర్భ జలాల శాఖ సంచాలకులు లక్ష్మణ్, భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సత్యవతి, ఐఐడీ శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణి, భారత నూనెగింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సురేష్, మెట్ట పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ కె.వి. రావు, అలాగే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ మహదేవప్ప పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా రంగాలకు సంబంధించిన నిపుణులు రైతులకు ఎల్‌నినో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే పంటల నిర్వహణ, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై పలు సూచనలు చేశారు.

# "పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి" - మున్సిపల్ కమిషనర్ రామాదుర్గ రెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

?సమాజ ఆరోగ్యమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న మన పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి. దేవరకొండ మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. వారి ఆరోగ్యం, భద్రత పట్ల పురపాలక సంఘం పూర్తి కట్టుబడి ఉందని వృత్తిపరమైన ప్రమాదాల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి, పని చేసే సమయంలో పీపీఈ కిట్లను తప్పనిసరిగా ధరించాలని తెలిపారు . పురపాలక సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'నమస్తే డే' కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగింది. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం మరియు భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నమస్తే పథకం కింద అర్హులైన పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ అధికారులు పీపీఈ కిట్లను అందజేశారు.కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించే ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రమావత్ సక్కు నాయక్, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# దేవరకొండ లో నాణ్యత ప్రమాణాలు పాటించని ఆర్వో ప్లాంట్లపై దాడులు నిర్వహించాలి

## హ్యూమన్ రైట్స్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఆర్వో తాగునీటి ప్లాంట్లపై వెంటనే ప్రత్యేక దాడులు నిర్వహించాలని హ్యూమన్ రైట్స్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి. రాథోడ్ డిమాండ్ చేశారు.?మున్సిపాలిటీ పరిధిలో సుమారు 40 ఆర్వో ప్లాంట్లు పనిచేస్తున్నాయని ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైన దేవరకొండలో ప్రజలు ఈ ప్లాంట్లపైనే ఆధారపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే అనేక ప్లాంట్లు ఎటువంటి చట్టబద్ధమైన అనుమతులు లైసెన్సులు లేకుండా నీటి నాణ్యత పరీక్షలు చేపట్టకుండానే యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. సక్రమంగా నిర్వహించని ప్లాంట్ల వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని ఫిల్టర్లు మెంబ్రేన్లు రసాయనాల వాడకంలో లోపాలు ఉంటే కిడ్నీ వ్యాధులు జీర్ణాశయ మరియు చర్మ సంబంధిత రోగాలు వచ్చే అవకాశం ఉందని రాథోడ్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవోలకు లిఖితపూర్వక ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఆర్వో ప్లాంట్లపై తక్షణమే సమగ్ర తనిఖీలు నిర్వహించి నీటి నాణ్యత పరీక్షా



నివేదికలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ విషయంలో ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

# దేవరకొండ మున్సిపాలిటీలో జల్ సంచయ్ జన భాగీదారి 3.0

## వర్షపు నీటి సంరక్షణపై అవగాహన సదస్సు

దేవరకొండ నీలగిరి వార్త

మున్సిపల్ పరిపాలనా ప్రాంతీయ సంచాలకులు సిడిఎంఏ ఆదేశాల మేరకు జల శక్తి అభియాన్‌లో భాగంగా చేపట్టిన జల్ సంచయ్ జన భాగీదారి 3.0 ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని వర్షపు నీటి నిల్వ గుంతల వద్ద వర్షపు నీటిని ఒడిసి పట్టడం భూగర్భ జలాల పునరుద్ధరణ మరియు సుస్థిర జల నిర్వహణ ఆవశ్యకతపై మున్సిపల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం, నీటిని పొదుపుగా వాడుకుంటూ భవిష్యత్ తరాల కోసం జల సంరక్షణ చేస్తామని మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాదుర్గ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వర్షపు నీటి సంరక్షణను బాధ్యతగా స్వీకరించాలని మున్సిపాలిటీ పరిధిలో ఈ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్ , పట్టణ ప్రణాళికా భవన పర్యవేక్షకురాలు టిపిబిఓ వర్షిత , పర్యావరణ ఇంజనీర్ రమావత్ సక్కు నాయక్ , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమరాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ లో పునరావాసం కల్పిస్తున్న గ్రామం పోగిళ్ళ








దేవరకొండ నీలగిరి వార్త

అడవి ఒడిలో పురుడు పోసుకుని అడవిని నమ్ముకొని కాయ కష్టం చేసి పిల్లలను సాకడంతోపాటు 50 ఏళ్లుగా దుర్భర జీవితాన్ని గడుపుతూ తమ జీవితా జీవితాలు ఇప్పుడిప్పుడే ఒక దారిలోకి వస్తున్న సమయంలో అమరాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అధికారులు తమను మరొక పునరావాసానికి తరలిస్తామంటే ఆ బాధ వర్ణనాతీతం అంటున్నారు పొగిల్ల గ్రామస్తులు. నాగార్జునసాగర్ నిర్మాణంలో సూర్యాపేట నుండి పొగిల్ల గ్రామంలో పునరావసంకల్పించారని ప్రస్తుతం ఫారెస్ట్ అధికారులు తమ గ్రామాన్ని దేవరకొండ మండలంలోని ముదిగొండ ఫారెస్ట్ భూముల్లో తమకు పునరావాసం కల్పిస్తామని అంటున్నారు. ఆకలి వచ్చిన బాధ వచ్చిన అడవికే చెప్పుకుందామని ఇప్పుడు తమను వేరే ప్రాంతానికి పంపిస్తున్నప్పటికీ తప్పని పరిస్థితుల్లో తమ జీవితాలను మెరుగుపరుచుకునేందుకు మరొక ప్రయాణానికి సిద్ధమయ్యామని తెలుపుతున్నారు. ప్రతి 18 సంవత్సరాల నిండిన వారికి 15 లక్షలు ఐదు ఎకరాల పట్టా భూమి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వడంతో పాటు పాఠశాల వైద్యశాల అంగన్వాడి ఏర్పాటు చేస్తూ ప్యాకేజీని ప్రకటించినట్లు తెలిపారు. సుమారు 80 కుటుంబాలు 300 జనాభాతో కూడిన పొగిల్లా గ్రామం మరొకసారి సొంత పుట్టిన ఊరుని వదిలి మళ్లీ తిరిగి ప్రయాణమవుతున్నాయి. పునరావస్తుందో ఇచ్చేటువంటి ప్యాకేజీలను ప్రభుత్వం పకడ్బంతిగా నిర్వహించి వారికి న్యాయం చేయాలని అప్పుడు గ్రామం నుండి తరులుతామని అంటున్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకలు

మద్దిరాల నీలగిరి వార్త జూలై 15

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పచ్చిపాల వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కేకు కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం స్వీట్లు పంచారు టపాసులు తేల్చి ఎమ్మెల్యే మందుల సామేలుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేశారు ఈ సందర్భంగా పచ్చిపాల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందులు సామేలు ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్తో నిండు నూరేళ్లు బ్రతకాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను అందంగా నిర్వహించారు.




# సర్ ఓటరు నమోదు దరఖాస్తు అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొరిశాల లింగయ్య

మద్దిరాల నీలగిరి వార్త జూలై 15

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో సర్ ఓటరు దరఖాస్తు అందజేయడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్ ఓటరు నమోదు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ప్రత్యేక సర్ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓ విజయలక్ష్మి కి దరఖాస్తు పారాన్ని అందజేసిన మద్దిరాల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొడిశాల లింగయ్య మాదిగ ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు బొందేకోల విజయ్ రాంపాక ఉమ నాగేల్లి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# గడువులోగా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

## తహసీల్దార్లకు చండూరు ఆర్డీవో శ్రీదేవి ఆదేశం

చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 14:

చండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించేందుకు చర్యలను వేగవంతం చేయాలని ఆర్డీవో శ్రీదేవి తహసీల్దార్లను ఆదేశించారు. మంగళవారం చండూరు ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె వివిధ రెవెన్యూ అంశాలపై పెండింగ్ దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్లక్ష్యానికి ఏమాత్రం తావులేకుండా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. రెవెన్యూ సేవలలో జాప్యానికి అవకాశం ఇవ్వకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సమావేశంలో చండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



# అంత్యక్రియల ఖర్చులపై కులపెద్దలతో ఆదివారం సమావేశం

**పేదలకు భారం కాకుండా అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం: చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**చండూరు, నీలగిరివార్తా ప్రతినిధి, జూలై 14:**

చండూరు మున్సిపల్ పరిధిలో అంత్యక్రియల నిర్వహణకు అయ్యే ఖర్చులను పారదర్శకంగా, ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా నిర్ణయించేందుకు రానున్న ఆదివారం అన్ని కులాల పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించారు.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు.?ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పేద కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల నిర్వహణకు అధిక ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సమావేశానికి హాజరయ్యే అన్ని కులాల పెద్దల అభిప్రాయాలు, సూచనలను స్వీకరించి, వాటిని పరిశీలించిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.అదేవిధంగా, ప్రతిరోజూ ఉపాధి కోసం వచ్చే కూలీల సౌకర్యార్థం గుండ్రేపల్లి చౌరస్తాను ప్రత్యేక లి'లేబర్ అడ్డా'లిగా గుర్తిస్తూ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు మెరుగైన



పౌర సేవలు అందించేందుకు చండూరు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బూతరాజు దశరథ్, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కొన్రెడ్డి మధు, కోడి సుష్మ, కలిమికొండ పారిజాత, కో–ఆప్షన్ సభ్యుడు ఖలీల్, కల్లెట్ల చంద్రకళ, మొగుదాల సత్తమ్మ, షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ 17వ వార్డు లో ఎస్ఐఆర్ ఫారమ్‌ల ప్రక్రియ వేగవంతం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణం 17వ వార్డు పరిధిలో బి ఎల్ ఓ బిఎల్ఏ పర్యవేక్షణలో ఓటర్ల నమోదు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని 17వ వార్డు బిఎల్ఏ వైయస్ కరుణాకర్ తెలిపారు.ఇందులో భాగంగా మంగళవారం నాడు బిఎల్ఓ చంద్రమౌళి తో కలిసి వార్డులో ఇంటింటికీ తిరిగి ఓటర్ల నుండి ఎస్ఐఆర్ ఫారమ్‌లను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ?ఈ ప్రక్రియలో ఇప్పటివరకు చాలామంది ఓటర్లు ఎంతో బాధ్యతాయుతంగా పాల్గొని వివరాలను అందజేశారని తెలిపారు. అయితే, ఇంకా ఎవరైనా ఫారమ్‌లను పూర్తి చేయని వారు ఉన్నట్లయితే వాటిని నింపి సంబంధిత ధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో? బిఎల్ఓ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం సుందరీకరణకు మరో ముందడుగు.. ఐలాండ్ నిర్మాణానికి స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**నీలగిరివార్తా:**

రామగుండం నియోజకవర్గాన్ని మరింత అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు ఈరోజు రామగుండంలోని ఘా–పవర్ హౌస్ సర్కిల్ వద్ద ప్రతిపాదిత ఐలాండ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులను పరిశీలిస్తూ, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఐలాండ్‌ను ఆధునిక నమూనాలో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆప్ పార్టీ జిల్లా యువజన విభాగం కమిటీ నియామకం.

**నీలగిరివార్తా**

ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన విభాగం కమిటీని మంగళవారం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమ సుందర్ ప్రకటించారు. జిల్లా యువజన కమిటీనీ ప్రకటించిన రాష్ట్ర కన్వీనర్ కు, రాష్ట్ర కార్యవర్గానికి ఆప్ పార్టీ జిల్లా అధ్యక్షులు అరవింద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీ జయశంకర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యల పైన పోరాటాలు చేస్తుంది. అని నిరుద్యోగులను అందర్నీ చైతన్య వ్యక్తులుగా చేసి వచ్చిన సమస్యలను ప్రభుత్వంతో పోరాటం చేయాలని అయన సూచించారు. యువజన విభాగం జిల్లా కన్వీనర్ గా వాసాల వసంత్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ సిరాజ్ ఖాన్, జిల్లా కో కన్వీనర్ గా భువనగిరి ప్రశాంత్, జిల్లా కోశాధికారి గా అంతడుపుల వెంకటేష్ లను నియమించారు. నూతనంగా ఏర్పడిన ఆప్ యువజన విభాగం నాయకులు రాష్ట్ర కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గానికి నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.






# ఓటర్ల సమగ్ర సవరణ 20వ తేది లోగా పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

**నీలగిరివార్తా**

ఈ నెల 20వ తేదీలోగా ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘన్‌పూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఓటర్ల నమోదు ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా 306 పోలింగ్ కేంద్రంలో పరిధిలో బీఎల్ఓ గీత నిర్వహిస్తున్న నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తూ, రోజువారీ నమోదు వివరాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన నమోదు ప్రక్రియను రానున్న ఐదు రోజుల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సర్ ప్రక్రియను ఎన్నికల సంఘం యాప్ ద్వారా సులభంగా ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు ఎన్యూమరేషన్ నమోదు ఫారాలను పూర్తి చేయడంలో ఎలాంటి సందేహాలు ఉన్నా బీఎల్ఓల సహాయం పొందవచ్చని స్పష్టం చేశారు. ఓటరు జాభితా పారదర్శకత కోసం మరణించిన వారు, వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారం జాబితా నుండి తొలగించనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, గడువులోగా వంద శాతం పూర్తి చేయడానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమారస్వామి, వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ రాజేశ్వరరావు,



# శిక్షణ ఉత్తమ విద్యాబోధనకు ఉపయోగపడుతుంది.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

**నీలగిరివార్తా**

ఉపాధ్యాయులకు శిక్షణ ఉత్తమ విద్యాబోధనకు ఉపయోగతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘన్‌పూర్ మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో కాటారం, మొగుళ్లపల్లి, మహముత్తారాం, భూపాలపల్లి మండలాల జడ్పి, కెజిబివి, మోడల్ పాఠశాలలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్స్ ఇస్తున్న ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ఫర్ క్వాలిటీ లెర్నింగ్ టు ట్రాన్స్ నేటివ్ క్లాస్ రూమ్స్ శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఆధునిక సాంకేతికతను అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించే దిశగా బోధన అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను సరైన దిశలో నడిపిస్తూ, భావి భారతానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల ముఖ్య బాధ్యత అని తెలిపారు. విద్యాబోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కీలకమైందని, దీని ద్వారా బోధనలో నాణ్యత పెరిగి విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాలు పెరిగి మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే 6 పాఠశాలల్లో విద్యార్థులకు ఏఐ శిక్షణ అందించామని, త్వరలో మరిన్ని పాఠశాలలకు విస్తరించనున్నట్లు వెల్లడించారు. గుణాత్మక విద్య సామర్థ్యవంతమైన ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాల పెంపు ఆధునిక బోధనా పద్ధతులు, సరికొత్త అధ్యాపన విధానాలు, తరగతి నిర్వహణపై శిక్షణ అవసరమని తెలిపారు. శిక్షణ సృజనాత్మక మరియు నాణ్యమైన బోధనకు మార్గదర్శనమని తెలిపారు విద్యార్థుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, మైనారిటీ సంక్షేమ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయి అధికారి బాబూరావు, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడిఓ భాస్కర్, ఎంఎంఓ విజయ్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దళిత సర్పంచ్‌నని అవమానించారు.. ఫ్లెక్సీ వివాదంపై తాండూర్ సర్పంచ్ ఆవేదన

**ప్రోటోకాల్ ఉల్లంఘనతో సర్పంచుల నిరసన.. బీఎల్ఏ సమావేశాన్ని బహిష్కరించిన ప్రజాప్రతినిధులు**

**నీలగిరివార్తా**

దళిత సర్పంచ్ అయినందుకే తనకు తగిన గౌరవం ఇవ్వకుండా, ఫ్లెక్సీలో తన ఫొటోను అవమానకరంగా ఉంచారని తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ ఆరోపించారు. మంగళవారం తాండూర్ ప్రెస్‌క్లబ్‌లో ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, పలువురు వార్డు సభ్యులు, సర్పంచులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తాండూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశాల్లో డీసీసీ అధ్యక్షుడు పి. రఘునాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్ స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ప్రోటోకాల్‌ను పూర్తిగా విస్మరిస్తున్నారని విమర్శించారు. ఇదే కారణంగా తాండూర్‌లో నిర్వహించిన బీఎల్ఏ కార్యకర్తల సమావేశాన్ని తాము బహిష్కరించినట్లు తెలిపారు.ప్రజలు నేరుగా ఎన్నుకున్న సర్పంచులైన తమకు కనీస గౌరవం, ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉందన్నారు. ఈ విషయాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తాండూర్ మండలంలో నెలకొన్న గ్రూపు రాజకీయాలకు పార్టీ అధిష్టానం వెంటనే చెక్ పెట్టాలని, పీసీసీ అధ్యక్షుడు, డీసీసీ అధ్యక్షుడు, బెల్లంపల్లి ఎమ్మెల్యే జోక్యం చేసుకుని స్థానిక ప్రజాప్రతినిధులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో మండలంలో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర రాజకీయ నష్టం తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాత నాగరాజు, తాండూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పట్టేం విష్ణు కళ్యాణ్, సహకార సంఘం డైరెక్టర్లు మసాడి తిరుపతి, కిష్టంపేట సర్పంచ్ సార్ల తిరుపతి, మాదారం త్రీ ఇంక్లైన్ సర్పంచ్ చందనాల రవికుమార్, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం: తపస్ ధర్నాకు బీజేపీ మద్దతు

**డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**నీలగిరివార్తా**

కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తపస్ (టిపియుఎస్) ఉపాధ్యాయ సంఘం చేపట్టిన ధర్నాకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలు, పీఆర్సీ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, కాలపరిమితితో చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తిరుపతి రావు, ప్రభాకర్ రావు, సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా అన్నప్రసాద వితరణ

ఫరూఖ్‌నగర్, జూలై 14, 2026:






**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈరోజు అమావాస్యను పురస్కరించుకుని అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘానికి చెందిన అన్ని విభాగాల ప్రతినిధులు హాజరై, తమవంతు సహకారం అందించారు. సమాజ హితమే ధ్యేయంగా సాగిన ఈ అన్నప్రసాద వితరణలో సంఘ ప్రతినిధులందరూ ఉత్సాహంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి తమవంతు ఆర్థిక సహకారాన్ని అందించిన దాతలు శ్రీ పలబట్ల శ్రీనివాసరావు దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ మరియు ఆర్యవైశ్య సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. సమాజ సేవా కార్యక్రమాల్లో ఇటువంటి దాతృత్వం మరెందరికో స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# అమావాస్య సందర్భంగా చౌడమ్మ గుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గో పూజ

**షాద్‌నగర్:నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ జులై 14**

అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని, షాద్‌నగర్‌లోని చౌడమ్మ గుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గో పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోవులకు ప్రత్యేక పూజలు చేసి, వాటికి పండ్లు, కూరగాయలను ఆహారంగా అందజేశారు.?ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గుంత సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గజవాడ యశ్వంత్ రాజ్ లు మరియు వనిత అధ్యక్షురాలు చంద్రిక మాట్లాడుతూ.. గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటారని, అమావాస్య రోజున గో పూజ చేయడం ఎంతో విశిష్టమైనదని తెలిపారు. గో సంరక్షణ కోసం తాము చేపట్టిన ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు కల్వ మాణిక్యం గడ్డం నందకిషోర్ ,గుగ్గిల్ల బాల రాజేష్, గుడిపల్లి రమణ, సురేష్, సామాజిక కార్యకర్త నీల రవీందర్, గడ్డం ఆంజనేయులు, సురేష్, సిగపాక లక్ష్మయ్య, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ పురోహితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు





# అదృశ్యమైన వ్యక్తిని పట్టుకొని తల్లిదండ్రుల కు అప్పగించిన

## నవాబు పెట్ ఎస్సై గిరి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టి గిద్ద గ్రామానికి చెందిన పోతురాజు ప్రదీప్ తండ్రి త్యాగరాజ్ అనే వ్యక్తి గత ఎనిమిది రోజుల క్రితం ఇంట్లో నుండి తండ్రి మందలించాడని కోపంతో వెళ్లిపోయాడు వెంటనే తండ్రి తల్లి అన్న కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది ఫోన్ నెంబర్ ట్రేస్ చేసి వైజాగ్ లో ఉన్నట్లు తెలుసుకున్నారు తర్వాత ఫోన్ రింగ్ అవ్వడంతో వెంటనే ఎస్సై గిరి వ్యక్తితో మాట్లాడి వైజాగ్ లో ఉన్న పోలీస్ స్టేషన్లో ఉండమని సమాచారం అందించారు లేదంటే నవాబ్పేట్ పోలీస్ స్టేషన్లు రావాలని తెలిపారు వెళ్ళిపోయిన వ్యక్తి నవాబుపేట పోలీస్ స్టేషన్కు వచ్చి లొంగిపోయాడు. వెంటనే గ్రామ సర్పంచ్ శ్రీధర్ రావును పిలిపించి అబ్బాయిని అప్పచెప్పారు వారితోపాటు వారి తండ్రి అన్న గ్రామ పెద్దల సమీక్షలు ఎస్సై అప్పజెప్పడం జరిగిందని పేర్కొన్నారు. మరొకసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. వీరితోపాటు. శాంత కుమార్. వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలను మోసం చేస్తున్న బంగారం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

**- అంబేద్కర్ ప్రజా సంఘం డివిజన్ కార్యదర్శి, బుడగ జంగం వెంకటేష్**

**తాండూరు, జూన్ 14 :**

బంగారం అమ్మకాల్లో ప్రజలను మోసం చేస్తున్న బంగారం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ప్రజా సంఘం తాండూరు డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని మురుషాద్ దర్గా ప్రాంతానికి చెందిన ఎండి. టిప్పు సుల్తాన్ అనే వ్యక్తి గత మే 26న స్థానిక సరాఫ్ బజార్‌లోని 'జీపీ జువెలర్స్ దుకాణంలో మహిళలకు సంబంధించిన 3 గ్రాముల బంగారు టాప్స్ కొనుగోలు చేశారు. షాప్ యజమాని 24 క్యారెట్ల బంగారానికి ఉన్న ధరను లెక్కగట్టి, మేకింగ్ ఛార్జీలతో కలిపి మొత్తం రూ. 46,050 వసూలు చేశారు. అయితే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీఎస్టీ బిల్లు ఇవ్వకుండా, దుకాణం పేరు ఉన్న ఒక సాదా కాగితంపై బిల్లు మాత్రం '22 క్యారెట్లు' అని రాసి బాధితుడికి అప్పగించారు. అదే విదంగా తాండూరు పట్టణంలోని మహాలక్ష్మీ జువెల్లర్స్, పవన్ జువెల్లర్స్ దుకాణాల్లో బంగారు కొనుగోలు చేశారు. ఇటీవల సదరు బాధితుడికి అత్యవసరంగా డబ్బులు అవసరం పడటంతో ఆ నగలని అమ్మడానికి వేరే దుకాణానికి వెళ్ళాడు. అక్కడ అది 24 క్యారెట్ల బంగారం కాదని 18 క్యారెట్లు అని తేలింది. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు హైదరాబాద్‌లోని అధికారిక గోల్డ్ టెస్టింగ్ సెంటర్‌లో ఆ నగల నాణ్యతను పరీక్షించారు. అక్కడే బాధితుడికి షాక్ తినే నిజం బయటపడింది. ఆ నగలు కేవలం 18 క్యారెట్ల ప్యూరిటీ మాత్రమే ఉన్నట్లు ల్యాబ్ నివేదిక ఇచ్చింది. ఇలా 24 క్యారెట్ల ధర వసూలు చేసి.. 18 క్యారెట్ల బంగారం ఇచ్చి తనను దారుణంగా మోసం చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మోసంపై గతంలో తాండూరు పట్టణ పోలీసు స్టేషన్ లో మే 5న, అలాగే జూన్ 24న రెండుసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఖాతాదారులను నమ్మించి, తప్పుడు ప్యూరిటీతో బంగారు నగలు విక్రయించి మోసానికి పాల్పడుతున్న జువెలరీ షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాండూరులో ఇలాంటి నకిలీ బంగారు దందా, ప్యూరిటీ మోసాలు ఎక్కువవుతున్నాయని జిల్లా కలెక్టర్,పోలీసు అధికారులు విచారణ చేపట్టి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజర్, పార్వత్ రెడ్డి, కలిమ్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.



# తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఎట్టిపరిస్థితుల్లోనూ తరలించనివ్వం

**- బీఆర్ఎస్ నాయకులు సంతోష్ గౌడ్**

**తాండూరు, జూన్ 14 :**

తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఎట్టిపరిస్థితుల్లోనూ తరలించనివ్వం బీఆర్ఎస్ నాయకులు సంతోష్ గౌడ్ అన్నారు. తాండూరు ప్రజలకు గత 25 సంవత్సరాలుగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిని మరో ప్రాంతానికి తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని బీఆర్ఎస్ నాయకులు సంతోష్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిని తరలించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రిని తాండూరులోనే కొనసాగించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని తరలించే నిర్ణయం తీసుకుంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. తాండూరు ప్రజలతో మమేకమైన ఈ ప్రభుత్వ ఆసుపత్రిని ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించనివ్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇర్షాద్ , అనిల్, యోగానంద్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు రుద్రు పాటిల్,అజాజ్,అనంత్ రెడ్డి, కరుణాకర్,సంతోష్ ,పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు రీ అంబర్స్ మెంట్ సత్యాగ్రహ దీక్ష

**సత్యాగ్రహ దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం**

**ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఫీజు రీ అంబర్స్ మెంట్ సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన బేరి రామచంద్ర యాదవ్**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఫీజు రీయింబర్స్ మెంట్ సాధ నకై ఆర్. కృష్ణయ్య హైదరాబాద్ లోనీ ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్షచేపట్టారు. ఈ దీక్షకు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మద్దతు తెలిపారు. ఆర్. కృష్ణయ్యతో పాటు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఫీజు బకాయిల స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలు 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, పాత విధానం కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్. కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు పెద్ద ఎత్తున విద్యార్థులతో ర్యాలీగా తరలి వచ్చి మద్దతు ప్రకటించారు. ఈ సత్యాగ్రహ దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విచ్చేసినారు , తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం , తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ , తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్ , శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు , బీసీ యువజన నాయకులు భేరి చంద్రశేఖర్ యాదవ్, బిసి సంఘాల నాయకులు కార్యకర్తలు యువజనులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# పటేల్ చెరువును సుందరవనంగా, శోభితవర్ణం గా తీర్చిదిద్దుతాం

## పి ఎ సి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు లో గుర్రపు డెక్క తొలగింపు కోసం దోమల నియంత్రణ కై డ్రోన్ సహాయం తో ఎటువంటి హానికరం కానీ కలుపు మందును పిచికారీ చేయించిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పటేల్ చెరువు సుందరీకరణ , అభివృద్ధి పనులలో భాగంగా గుర్రపు డెక్క తొలగింపు కొరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు హానికరం కలగకుండా ఉండేందుకు వీలుగా కలుపు మందు ను డ్రోన్ సహాయం తో పిచికారి చేయడం జరుగుతుంది అని, దీని వలన పూర్తి స్థాయిలో గుర్రపు డెక్క తొలగించడం జరుగుతుంది అని, దీని ద్వారా దోమల నియంత్రణ జరుగును అని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు. పటేల్ చెరువును సుందరవనంగా, శోభితవర్ణంగా తీర్చిదిద్దుతామని అదేవిదంగా చెరువ చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ను సంరక్షిస్తామని గాంధీతెలియచేసారు. చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను ,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన చైర్మన్ గాంధీ చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క ను తొలగించి, చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది , తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ చెప్పటం జరిగినది .చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని , చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని గాంధీ చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలియచేసారుఈ కార్యక్రమంలో నాయకులు , కాలనీ వాసులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.





# రామడుగు తహసీల్దార్ ను సన్మానించిన బిజెపి నాయకులు:

**నీలగిరి వార్త**

రామడుగు మండల తహసిల్దార్ దాసరి రాజమల్లు ను మంగళవారం స్థానిక బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్ట రవీందర్ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిట్టవేణి అంజిబాబు మైనారిటీ సెల్ జిల్లా నాయకులు ఎండీ. అల్లావుద్దీన్ సీనియర్ నాయకులు మునిగంటి శ్రీనివాసచారి రామడుగు బిజెపి బూత్ కన్వీనర్ నాగి లక్ష్మణ్ రంగసాయి పల్లె(బిఎల్ఎ)-2 మడుపు సత్యనారాయణ చారి తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అక్షయపాత్రకు నోచుకోని యావపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

**విద్యార్థులకు వెంటనే అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం అందేటట్లు చూడాలి**

**యావపూర్ గ్రామ సర్పంచ్. లక్ష్మణ్ శివ నీల**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని యావాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అక్షయపాత్ర మధ్యాహ్న భోజనం లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు అదేవిధంగా స్కూలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం పాఠశాలలో 26 మంది పిల్లలు ఉండడంతో మధ్యాహ్న భోజనం అందించలేకపోతున్నారని తెలిపారు. అక్షయ పాత్ర సిబ్బందిని మొరపెట్టుకున్న గ్రామానికి రోడ్డు బాగోలేదు పాత్రలు లేవని కాలం వెళ్ళదిస్తున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో స్కూలుకు సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు అన్ని స్కీములు ఇవ్వగ కూడా ఇంత నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థుల తల్లిదండ్రులు ధ్వజమెత్తారు దీనిపై గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ శివనిల ను వివరణ కోరగా. స్కూల్లో ఉన్న మధ్యాహ్న భోజన సమస్యపై మండల ఎంఈఓ ను కలిసి అడగగా సరైన సమాధానం ఇవ్వలేకపోవడంతో మండల అధికారులను ఎన్నోసార్లు కలవడం జరిగిందని తెలిపారు గ్రామంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వంట మనిషి కూడా బంద్ చేయడంతో మరింత ఇబ్బంది కలుగుతుందని తెలిపారు గ్రామానికి మండల అధికారులు స్పందించి వెంటనే అక్షయపాత్ర వచ్చే విధంగా చర్యలు తీసుకోగలరని తెలిపారు మండల ఎంఈఓ ను నివారణ కోరగా అక్షయపాత్ర సిబ్బందిని పలుసార్లు యావపూర్ పాఠశాలకు అక్షయపాత్ర భోజనాన్ని పంపించమని కోరిన కానీ పంపించడం లేదని మరో రెండు మూడు రోజులలో మధ్యాహ్న భోజనాన్ని అక్షయపాత్ర ద్వారా పంపించడానికి కృషి చేస్తానని ఎంఈఓ









# తూర్పుగోదావరి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా నాగబాబు ఏకగ్రీవ ఎన్నిక

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : తూర్పుగోదావరి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా చిట్టా బత్తుల నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొవ్వూరు పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియకు స్థానిక సంఘం అధ్యక్షులు మేదూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. అడహక్ జిల్లా ఎన్నికల కమిటీ సభ్యులు అందనాపల్లి సత్యనారాయణ, కొండేపాటి సత్యనారాయణ, తణుకు వెంకటేశ్వరరావు, బయ్యవరపు నాగేశ్వరరావు, ఏలేటి మల్లేశ్వరరావు, పేరూరి భాస్కరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధి గల 19 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని నాగబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చిట్టా బత్తుల నాగబాబు మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణులందరినీ ఏకం చేసి, పటిష్టమైన నాయకత్వంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు. జిల్లాలోని నాయి బ్రాహ్మణులకు ఏ కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని, సభ్యుల వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సంఘం అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాల ప్రతినిధులతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్రంలోనే తూర్పుగోదావరి జిల్లా సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు, రాజమండ్రి పట్టణ సంఘాల ప్రతినిధులు బొండపల్లి నరసింహారావు, పట్నాల శ్రీనివాసరావు, కోడూరి రాము, పొన్నాడ సూరిబాబు, చింతలపూడి ప్రసాదు, కందికొండ అనంతతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# గోదావరి పుష్కర ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం దృష్టి కొవ్వూరు డివిజన్‌లో స్థల పరిశీలన

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు: రాబోయే గోదావరి పుష్కరాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేసేందుకు జిల్లా యంత్రాంగం సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా మంగళవారం కొవ్వూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ముందస్తు ప్రణాళికలతో ఏర్పాట్లుదొమ్మేరు, కుమారదేవం, దేవరపల్లి, ప్రక్కిలంక, పైడిమట్ట, తాళ్లపూడి తదితర ప్రాంతాల్లో పుష్కర్ నగరాల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.. పుష్కర్ నగర్ల ఎంపికలో భద్రత, వరద ముప్పు లేని ప్రాంతాలు, రవాణా సౌలభ్యం వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. స్నాన ఘట్టాల వద్ద నీటి ప్రవాహం, లోతు వంటి అంశాలపై స్థానిక మత్స్యకారులు, గ్రామ పెద్దల సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. పటిష్టమైన భద్రత, సమన్వయంతో పనులుభక్తుల రక్షణే ధ్యేయంగా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని ఎస్పీ డి. నరసింహ కిషోర్ తెలిపారు. రద్దీని క్రమబద్ధీకరించేందుకు డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల నిఘాతో పాటు ప్రత్యేక బృందాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ స్థలాల్లో స్పష్టమైన ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం, విద్యుత్ వంటి కనీస వసతుల కల్పనలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గడువులోగా పనులను పూర్తి చేయాలని జిల్లా ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, ఆర్డీవో కె. ఆనందరావు, పుష్కర్ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ రెడ్డి, ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని కొవ్వూరులో జనసేన నేతల ప్రత్యేక పూజలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరుతూ మంగళవారం కొవ్వూరు పట్టణ, మండల జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇటీవల ముంబైలో పవన్ కళ్యాణ్ కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతమైన విషయం తెలిసిందే. ఆయన త్వరగా కోలుకుని, తిరిగి ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తూ జనసేన నాయకులు కొవ్వూరులోని శివాలయంలో .పరమశివునికి పాలాభిషేకం నిర్వహించి, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు, కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు, పశ్చిమగోదావరి జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ కల్లేపల్లి ప్రభాత్ చంద్రతో పాటు పట్టణ నాయకులు పోలిశెట్టి శివ, ఉప్పులూరి శివ, కాపకాయల సతీష్, మజ్జి శేఖర్, ఇంజవరపు చంద్రబాబు, బోడసింగి రాంబాబు, కసిరెడ్డి వెంకట దుర్గారావు, పాలింకి రమేష్ నాయుడు, జవాది నాగేంద్ర, మైలపల్లి శివ, గారిగీనా రమణ, పిక్కి కొవ్వూరయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిఐ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో మహిళలపై జరిగే నేరాలపై జెడ్పీ హెచ్‌ఎస్ హైస్కూల్ లో అవగాహన సదస్సు

మంత్రాలయం,జూలై 14 నీలగిరి వార్త

కర్నూల్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు మంగళవారం రోజున మంత్రాలయం సీఐ.దస్తగిరి బాబు, ఎస్సై మల్లికార్జున మరియు వారి సిబ్బంది తో కలసి మంత్రాలయంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో మహిళలపై జరిగే నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ దస్తగిరి బాబు, ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ చిన్న పిల్లలపై మరియు మహిళల పై జరిగే నేరాలు, ఈవ్ టీజింగ్ గురించి వాటికి వున్న శిక్షల గురించి, తెలియజేశారు. బాల్య వివాహాలు చేయరాదు. అలా చేస్తే ప్రోహిబిషన్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ కిందకింద కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడునరోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి,
మైనర్ లు వాహనాలు నడుపరాదని,మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ అలా చేస్తే చట్ట ప్రకారం జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుననీ,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సారా తయారీ చట్టరీత్యా నేరంతాళ్లపూడి ఎస్సై రామకృష్ణ హెచ్చరిక

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి: మండల పరిధిలోని సూరయ్యపేట గ్రామ శివారు కాలువ కింది భాగంలో అక్రమంగా సారా తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు తాళ్లపూడి పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఎస్సై రామకృష్ణ నేతృత్వంలోని పోలీస్ బృందం చేపట్టిన ఈ తనిఖీల్లో, సారా తయారీకి సిద్ధం చేసి ఉంచిన సుమారు 600 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించారు. నిందితులు నిల్వ ఉంచిన ఈ ఊటతో పాటు, సారా తయారీకి ఉపయోగించే సామగ్రిని పోలీసులు పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ సారా తయారీని ఏమాత్రం ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సారా తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరమని, దీనికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సారా సేవించడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరిస్తూ.. ఇది కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా, కుటుంబాల ఉనికికే ముప్పుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సారా వల్ల కాలేయం, కిడ్నీ సంబంధిత వ్యాధులు రావడం వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని, పేద కుటుంబాలు ఆర్థికంగా మరింత చితికిపోతాయని తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాల వల్ల గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగడమే కాకుండా, యువత పెడదోవ పట్టే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సారా తయారీ లేదా విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన ప్రజలను కోరారు.



# కొవ్వూరులో అన్నదాతల ఆవేదన: పంట పొలాల్లో వ్యవసాయ మోటార్ వైర్ల చోరీ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు మండలంలోని నందమూరు, దొమ్మేరు, పశివేదల పరిసరాల్లోని పంట పొలాల్లో వ్యవసాయ మోటార్లకు సంబంధించిన రాగి వైర్ల చోరీ వ్యవహారం స్థానిక రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వర్షాభావ పరిస్థితుల వల్ల ఇప్పటికే పంటల సాగు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న అన్నదాతలకు, నిత్యం జరుగుతున్న ఈ వైర్ల దొంగతనాలు మరింత గడ్డు పరిస్థితులను సృష్టిస్తున్నాయి. సుమారు 150 నుంచి 200 అడుగుల లోతులో ఉండే సబ్మెర్సిబుల్ మోటార్లకు విద్యుత్తును సరఫరా చేసే వైర్లను దొంగలు అదను చూసి కత్తిరించి తీసుకెళ్లిపోతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే నందమూరు గ్రామ పరిధిలో పదికి పైగా మోటార్లకు ఉన్న వైర్లు చోరీకి గురికావడం స్థానికంగా కలకలం రేపింది. చేతికి అందినంత మేర వైరును దొంగలు అపహరించుకుపోవడంతో, విద్యుత్ సరఫరా నిలిచిపోయి పంటలకు సకాలంలో తడులు అందక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వరుస దొంగతనాలపై తక్షణమే స్పందించి, పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# రైతులు పంటల బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి మంత్రాలయం

టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం, జూలై 14 నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న పంటల బీమా పథకాలను అర్హులైన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ప్రత్తి, వేరుశనగ, టమోటా పంటలకు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఔదీజ×రూ) వర్తిస్తుందని, రైతులు జూలై 15వ తేదీలోపు కామన్ సర్వీస్ సెంటర్ (జూజ) ద్వారా ఇండస్ఇండ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరుతో నిర్దేశించిన ప్రీమియంను చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి, మొక్కజొన్న, కందులు, జొన్న, ఆముదం, ఎర్ర మిరప, కొర్ర, సజ్జలు, ఉల్లి పంటలకు బీమా వర్తిస్తుందని తెలిపారు. వరి మినహా అన్ని పంటలకు జూలై 31లోపు,వరి పంటకు ఆగస్టు 15లోపు టాటా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ద్వారా ప్రీమియం చెల్లించి పథకంలో చేరాలని రైతులకు సూచించారు. అర్హత కలిగిన రైతులందరూ చివరి తేదీలకు ముందే సమీప జూజ కేంద్రంలో ప్రీమియం చెల్లించి పంటల బీమా పథకంలో నమోదు చేసుకుని, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల నుంచి ఆర్థిక రక్షణ పొందాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి రెడ్డి రైతులకు తెలియజేశారు.

# పంటల బీమాను ప్రభుత్వమే భరించాలి

## ∞ అన్నదాతల పై భారం వేయడం సరికాదు.....

## ∞ మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

మంత్రాలయం, జూలై 14 నీలగిరి వార్త



ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో వర్షభావం ఆశించిన స్థాయిలో రాకపోవడంతో అన్నదాతలు సాగు చేసిన పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రైతులు వెంటనే పంటల వారీగా నిర్ణయించిన పంటల బీమా నగదు చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించింది. అయితే ఇప్పటికే రైతులు పెట్టుబడులు పెట్టి పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి తరుణంలో బీమా నగదు చెల్లించాలని అన్నదాతల పై భారం వేయడం సరికాదని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం లో కరోనా కష్టాలు ఉన్నప్పటికీ రైతులు సాగు చేసిన పంటలకు ప్రభుత్వమే బీమా చేయించేదని గుర్తు చేశారు. అన్నదాతలకు అండగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం ఇలాంటి భారం మోపడం సరికాదని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి గత ప్రభుత్వంలో మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా పంటల బీమా రైతు లతో కాకుండా ప్రభుత్వమే చెల్లించాలని ఆయన కోరారు.

# దాతల సహకారంతో సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

**స్కిల్ ప్లస్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన. మంత్రి కొండా సురేఖ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలోని సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దేశ్‌పాండే ఫౌండేషన్, దాతల సహకారంతో రూ. 25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన స్కిల్ ప్లస్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, దాతలు ఎన్.సి. మూర్తి, జీవన్ మూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ జి. పోశయ్య, మాజీ ప్రిన్సిపాల్ ఎ. ధర్మారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు మంత్రి కొండా సురేఖకు కళాశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికింది. అనంతరం చంద్రకాంతయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్‌సీసీ క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించగా, అతిథులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. యువత నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం దేశ్‌పాండే ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన స్కిల్ ప్లస్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి పరిశీలించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నెహ్రూ మెమోరియల్ పాఠశాల విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలు అందించారు. తదుపరి జరిగిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ జి. పోశయ్య, మాజీ ప్రిన్సిపాల్ ఎ. ధర్మారెడ్డి, దాత ఎన్.సి. మూర్తి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మంత్రి కొండా సురేఖ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దాత ఎన్.సి. మూర్తి మాట్లాడుతూ, ఈ కళాశాలలో చదివి విదేశాల్లో స్థిరపడిన తమలాంటి పూర్వ విద్యార్థులు తమ స్వస్థల అభివృద్ధికి చేయూతనివ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. దాత జీవన్ మూర్తి మాట్లాడుతూ, సమాజానికి తిరిగి సేవ చేయగలగడం గొప్ప అవకాశమన్నారు. యువత నిరుద్యోగంతో బాధపడకుండా, కంప్యూటర్ నైపుణ్యాలు సాధించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతో దేశ్‌పాండే ఫౌండేషన్ ద్వారా ఈ స్కిల్ ప్లస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చివరగా అతిథులు, దాతలను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా

**బి ఎల్ ఓ లకు బాసటగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఎన్నికల కమిషన్ తలపెట్టిన కార్యక్రమంలో ఓటర్లు అవగాహన లేక సరి అయిన సమాచారం లేనందున ఎన్యుమరేషన్ ఫారములు ఇవ్వడం లేదని ఇట్టి సర్ కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ గడువు పెంచి ప్రతి డివిజన్లో సమాచారం తెలుపుటకు అవగాహన కలిగిన అధికారిని అందుబాటులో ఉంచాలని 40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి ఎన్నికల కమిషన్ అధికారులను కోరినారు ఎన్యుమరేషన్ ఫారంలో పొంతన లేని వివరాలను అడగడం కొందరికి ఇంకా ఎన్యుమరేషన్ ఫారంలు అందక బి ఎల్ ఓల చుట్టూ ఆన్లైన్ల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు ప్రతిరోజు బి ఎల్ వో లు వివిధ రాజకీయ పార్టీకి సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నప్పటికీ పూర్తిస్థాయిలో గడువులోపు ఎన్యుమరేషన్ ఫారములు రావడం లేదన్నారు మంగళవారం రోజున 40 వ డివిజన్లోని ఉర్సు ప్రతాప్ నగర్ లో బూత్ నెంబర్ 178 ‘179 పరిధిలోగల ఓటర్లకు అవగాహన కల్పించి ఎన్యుమరేషన్ ఫారంలను నింపి బిఎల్ఓ కు అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఎల్ వో సుధా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరుపల్ల గౌతం, అనిత, గాడిపెల్లి కన్నయ్య, గాడిపెల్లి పద్మ, బిట్ల మహేష్, బూర మధు, కూసం సునీల్ అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.



# రచయిత్రుల సభలలో కొత్తపల్లికి ఘన సన్మానం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూలై 14

మండలి వేంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా...3 వ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహా సభలు విజయవాడలో కేబిఎన్ కళాశాల ఆవరణలోప్రముఖ రచయిత్రి కీర్తిశేషులు యద్దనపూడి సులోచనా రాణి సభా ప్రాంగణం లో 11, 12 తేదీలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం వికాస వేదిక సాహిత్య సంస్థ అధికార ప్రతినిధి, కవి, రచయిత, మిమిక్రీ కళా కారుడు కొత్తపల్లి కృష్ణారావు సమన్వయ కర్తగా వ్యవహరించి “ ఇల్లెందుల సరస్వతీ దేవి వేదికపై కవయిత్రులను సమన్వయ పరచి తన మిమిక్రీ కళా ప్రదర్శనతో మహిళలను చైతన్య పరచే పాటలతో ఆకట్టుకున్నారు. ముగింపు సభలో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, డాక్టర్ బిఆర్అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె ఆర్ రజిని, డాక్టర్ రాయపాటి శైలజ, ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషన్ అధ్యక్షురాలు, మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా మహా సభల ప్రత్యేక జ్ఞాపిక, శాలువా, ప్రశంసా పత్రంతో ప్రత్యేక పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వికాస వేదిక సాహిత్య సంస్థకు అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్ శ్రీనివాస్, బుక్కా సత్యనారాయణ, యడవల్లి శైలజ, తిరునగరి శ్రీనివాస్ లు కృష్ణారావును అభినందించారు.



# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలో వివిధ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో వివిధ ప్రభుత్వ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, టెండర్ల స్థితి, అమలులో ఉన్న ప్రాజెక్టుల వివరాలను సమగ్రంగా సమీక్షించి అధికారులకు పలు దిశానిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టెండర్ ప్రక్రియ పూర్తయిన పనులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఇంకా టెండర్ ప్రక్రియ పూర్తికాని పనులను వేగవంతంగా పూర్తి చేసి, అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల పనుల్లో ఆలస్యం జరగకుండా ప్రతి పనిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యతతో పాటు సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి



బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ సమ్మయ్య, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, సంతోష్ బాబుతో పాటు ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

**అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్లాస్టిక్ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణతో పాటు వివిధ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.

సోమవారం హనుమకొండ లోని రోడ్లు భవనాల (ఆర్అండ్‌బీ) అతిథి గృహంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్నలతో కలిసి హన్మకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, శాఖల మధ్య సమన్వయం, ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పన, శాంతిభద్రతలు, నేర నియంత్రణ, వుమెన్ సేఫ్టీ తదితర వివిధ అంశాల పై వారు చర్చించారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, వేగవంతమైన, పారదర్శక పాలనను అందించాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేయాలని మంత్రి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నగర పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ చర్యలు, జీడబ్ల్యూఎంసీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లోపభూయిష్టంగా ఉన్న విద్యుత్ దీపాలను వెంటనే మరమ్మతు చేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ గ్రీన్ మార్కెట్‌లో నిర్మిస్తున్న సమీకృత కూరగాయలు--మాంసాహార (ఇంటిగ్రేటెడ్ వెజ్--నాన్‌వెజ్) మార్కెట్ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన మంత్రి, పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాబోయే బోనాల పండుగ సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రత తదితర అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పండుగను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జీడబ్ల్యూఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సువర్ణాపురంలో ముమ్మరంగా ఎస్ఐఆర్ సర్వే

ముదిగొండ, నీలగిరి వార్త, జూలై 14.

సువర్ణాపురం గ్రామంలో ముమ్మరంగా ఎస్ఐఆర్ సర్వే.. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సువర్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, మాజీ బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట ధర్మరావు ఈ కార్యక్రమం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలో 800 మందికి పైగా లబ్ధిదారులు గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని సర్వే కేంద్రానికి హాజరై తమ వివరాలను నమోదు చేసుకుని ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి, జిపివో, బిఎల్ఓ, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు సహకరించారు. ఈ సందర్భంగా తోట ధర్మరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్వేలు ఎంతో కీలకమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత పత్రాలతో సర్వే కేంద్రానికి వచ్చి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామస్థుల సహకారంతో కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా, ముమ్మరంగా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



# సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వాస్పత్రి

తక్షణమే1000 పడకలకు పెంచాలి

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలి

ఆసుపత్రి సూపరింటెండెంట్ కు వినతి పత్రం

సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

జూలై 14:

సమస్యల వలయంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి కొటమిట్లాడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు .ఈ సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకి ఒకే ఒక ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి ఉందని ,ఈ ఆసుపత్రికి జిల్లా నుండి కాకుండా ఆంధ్రప్రదేశ్, చత్తీస్గఢ్, తెలంగాణ నుండి వేల సంఖ్యలో వైద్యం చేయించుకోవడానికి రోగులు వస్తున్నారని, వైద్య సదుపాయాలు సరిగా లేవని అన్నారు. ఓపీలో నిలబడి చీటీ రాయించుకోవాలని, చీటీ రాయించుకోవడానికి లైన్లో సరిపోక జనం కిక్కిరిసిపోతున్నారని అన్నారు . వెంటనే ఒపీ సెంటర్ ని పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మందుల తీసుకునే కౌంటర్ దగ్గర కూడా జనాలు చాలామంది నిలబడి ఉంటున్నారని, మందులు కౌంటర్ ను కూడా మరొకటి పెంచాలని అన్నారు. 575 పడకల ఉన్న ఈ ఆసుపత్రిని వేయి పడకలుగా పెంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలన్నారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తగ్గట్టుగా కాంట్రాక్ట్ డాక్టర్లు కాకుండా రెగ్యులర్ డాక్టర్లను నియమించాలన్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గైనకాలజిస్ట కొరత తీవ్రంగా ఉందని, వెంటనే డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి భవన నిర్మాణాల కోసం 300 కోట్లు మంజూరు చేయాలని అన్నారు. ఇప్పటికే నిర్మించిన కొత్త భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. ఇప్పుడు ఉన్న పాత ఆస్పత్రిలోనే ఓపీలను సౌకర్యవంతమైన విధిగా మార్చడానికి ఇప్పటికే సుమారు 20 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, పాత ఆస్పత్రిని రికన్సెప్ట్ చేసి రోగులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యవంతంగా నిర్మించాలన్నారు. 6 కోట్లకు మంజూరైన ఎమ్మారైని ఏర్పాటు చేయాలన్నారు. కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి మూలన పడేసిన స్కానింగ్ సెంటర్ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మారై, స్కానింగ్ లేకపోవడం వల్ల నిరుపేదలు పరీక్షలు చేయించుకోవాలంటే వేల రూపాయల ఖర్చు అవుతున్నాయని దీంతో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వాటికి మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తేవాలని కోరారు. ఆస్పత్రిలో రెగ్యులర్ గుండె సంబంధిత వ్యాధి వైద్యులు లేరని, వెంటనే రెగ్యులర్ డాక్టర్ను నియమించాలని అన్నారు. ఆస్పత్రిలో సిబ్బంది కూడా తగినంత మంది లేరని అన్నారు. శానిటేషన్ , పారిశుద్ధ కార్మికులు తగినంత మంది లేరని, అవసరమైన మేరకు సిబ్బందిని పెంచాలని అన్నారు. ఉన్న వారికి కూడా మూడు నెలలు ఆరు నెలలు పాటు జీతాలు సరిగా ఇవ్వకపోవడంతో వారు మధ్య మధ్యలో సమ్మెలు చేస్తుండడంతో పారిశుద్ధ సమస్య తీవ్రమవుతుందన్నారు. కార్మికులను కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సదరన్ క్యాంపు లో కూడా సౌకర్యాలు లేకపోవడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. క్యాంపులు కూడా పెంచాలని కోరారు. కాళ్లు విరిగిన చేతులు విరిగిన ఆర్థోపెడిక్ సంబంధించి ఎక్స్ రేలు తీసి వెంటనే ఇవ్వాలని , ఎక్రే దగ్గర కనీసం మూడు నాలుగు గంటలు పడుతుందని, దీనివల్ల ప్రజలకి ఇబ్బంది అవుతుందని, రోగులకు ఆలస్యం కాకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. రక్త పరీక్షలు దగ్గర కూడా చాలా ఆలస్యం అవుతుందని ,పరీక్షలు కూడా సుమారు మూడు నాలుగు గంటలు పడుతుందని రిపోర్టు త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు. ఆసుపత్రిలో రోగులందరికీ నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని, వారానికి ఒకసారి నాన్ వెజ్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోగులకు మందులన్నీ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమందికి ఈ మందులు దొరకవు బయట తెచ్చుకోండి అని చెప్పి చిట్టీలు రాస్తున్నారని ఆరోపించారు .అన్ని జబ్బులకు మందులు ఆసుపత్రిలోని ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనువాసురావు, బండారు రమేష్, ఎంఏ జాబ్బర్, ఎస్కే మీరా సాహిబ్, టి విష్ణు, పి రమ్య, మెరుగు రమణా, ప్రవీణ్, మధు, ఎస్కే నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, ఎస్కే ఇమామ్, అమరావతి, కూరపాటి శ్రీను , బాగం అజితా, రాజు, సదానందం, కుటుంబరావు, పోతురాజు వెంకట్, త్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ (అలుమ్ని) భవన నిర్మాణానికి అందరూ సహకరించాలి

ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల కోసం (అలుమ్ని) ఆత్మీయ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం (గాూా) అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. త్వరలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు.మంగళవారం కళాశాల ప్రాంగణంలో అలుమ్ని భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పూర్వ విద్యార్థుల సంఘం కమిటీ సభ్యులతో కలిసి ఆయన సందర్శించి, స్థల అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కళాశాలలో శరవేగంగా కొనసాగుతున్న నూతన భవన నిర్మాణ పనులను కూడా పరిశీలించి, ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో చదివిన పూర్వ విద్యార్థులందరూ తమ కళాశాల పట్ల ఉన్న అనుబంధాన్ని చాటుతూ అలుమ్ని భవన నిర్మాణానికి స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ భవనం భవిష్యత్ తరాల పూర్వ విద్యార్థులకు సమావేశాలు, సేవా కార్యక్రమాలు, శిక్షణలు, మార్గదర్శక కార్యక్రమాలకు శాశ్వత వేదికగా నిలుస్తుందని తెలిపారు.అలుమ్ని భవన నిర్మాణానికి విరాళాలు అందించదలచిన వారు క్రింది బ్యాంకు ఖాతాకు జమ చేసి, రశీదు వివరాలతో పాటు తమ పేరు, బ్యాచ్, సంప్రదింపు వివరాలను సంఘం కోశాధికారి పడిశాల ఆనంద్ కుమార్ కు తెలియజేయాలని కోరారు.ఖాతా వివరాలు:ఖాతా పేరు: పూర్వ విద్యార్థుల సంఘం ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్.ఖాతా సంఖ్య: 62052476227
బ్యాంకు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ాదీ×), ఎంజీఎం శాఖ, వరంగల్.
ఈ సందర్భంగా కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధుల కేటాయింపులో, అలాగే అలుమ్ని భవనానికి స్థల కేటాయింపునకు అనుమతులు పొందడంలో విశేష సహకారం అందించిన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ సేవలను కొనియాడారు. ఆయన అనుభవం, మార్గదర్శకత్వం కళాశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘానికి శాశ్వత ఆహ్వానితుడిగా ఆయన సేవలను వినియోగించుకోవాలని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు ప్రకటించారు.అనంతరం ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మణ్ నూతన కళాశాల భవన నిర్మాణ పనుల పురోగతిని పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సంఘం కమిటీ సభ్యులు ఉమేందర్, భిక్షపతి, సాయిరాజ్, మధుసూదన్, భావనరుషి, కుమార్, శశి, రవి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన

బల్దియా కమిషనర్ టి. వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భం గా హనుమకొండ పరిధి ప్రగతినగర్‌లోని 15 ఎం.ఎల్.డి సామర్థ్యం గల ఎస్‌టిపి ప్లాంట్ పనులను, రామ్‌నగర్‌లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ - నాన్ వెజ్ మార్కెట్ (ఐవిఎన్‌ఎం) నిర్మాణ పనులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం 66వ డివిజన్ దేవన్నపేటలో నిర్మించతలపెట్టిన ఎస్‌టిపి కోసం గుర్తించిన స్థలాన్ని, హనుమకొండ పరిధి రెడ్డిపురంలో ప్రతిపాదిత ఎస్‌టిపి నిర్మాణ స్థలాన్ని కూడా పరిశీలించారు. వరంగల్ నగర పరిధి లోని లక్ష్మీపురంలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ వెజ్ - నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను, ఉర్సుగుట్ట ప్రాంతంలో 5 ఎం.ఎల్.డి సామర్థ్యంతో ఇప్పటికే నిర్మించిన ఎస్‌టిపి ప్లాంట్‌ను కూడా కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ పనుల నాణ్యత, నిర్వహణ తీరుపై అధికారులను ఆరా తీశారు. నిర్ణీత గడువులోపు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్‌టిపిల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. మార్కెట్ల నిర్మాణంలో సూచించిన నిర్దేశిత ప్రమాణాలు పాటించాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో కమిషనర్ వెంట ఎస్ ఈ రాజ్‌కుమార్, ఈఈ రవికుమార్, డి ఈ లు రాజ్‌కుమార్, సారంగం తదితర అధికారులు ఉన్నారు.



# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలనీ కోరుతూ

14న సెక్రటేరియట్ ముట్టడికి వామపక్షాల విద్యార్థి సంఘాల పిలుపు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోజులై 14 న (మంగళవారం)సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెళ్లకుండా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం డి యునుస్ పస్తం పృథ్వీరాజ్ లను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్బంగా యునుస్ మాట్లాడుతూ అరెస్ట్ లతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరని నిరసన లు తెలిపేందుకు స్వేచ్ఛయుత వాతావరణం ఉంటుందని ప్రగాల్భాలు పలికిన రేవంత్ రెడ్డి ఇలా విద్యార్థి నాయకులను అరెస్ట్ లు చేయించడం సిగ్గుచేటు అని అన్నారు ఎన్ని అరెస్ట్ లు చేసినా ఎంత నిర్భంధించినా స్కాలర్షిప్ ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేసే వరకు పోరాటాలు ఆపేది లేదని స్పష్టం చేశారు. ఇకనైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఫీజు బకాయిలను స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలనీ లేని పక్షం లో ఆందోళనలను ఉదృతం చేస్తామని హేచ్చరించారు.




# కౌలు రైతుల గుర్తింపు కాలగర్భంలో కలిసినట్లేనా

పెద్దారపు రమేష్, ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కౌలు రైతుల పరిస్థితి మెరుగుపడుతుందని ఎంతో మంది ఆశించారు. కానీ వారి ఆశలు నెరవేరలేదు. పెనం నుంచి పొయ్యిలో పడినట్లుగా కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తిలో కీలక భూమిక పోషిస్తున్న కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడం విచారకరం. ఇది వ్యవసాయ రంగాన్ని పరోక్షంగా కార్పొరేట్ వ్యవసాయానికి అప్పగించే విధానంగా మారుతోంది.పంటల ఉత్పత్తిలో కౌలు రైతుల పాత్ర అత్యంత కీలకమని నీతి ఆయోగ్ కూడా పేర్కొంది. భూమిపై ఎలాంటి యాజమాన్య హక్కులు లేకపోయినా, కౌలు రైతుల శ్రమతోనే పంటలు పండుతున్నాయి. అయితే కౌలు పేరుతో భూ యజమానులు, అప్పుల పేరుతో వడ్డీ వ్యాపారులు, పంటల కొనుగోలు పేరుతో మధ్యవర్తులు, సరైన మార్కెట్ సౌకర్యాలు కల్పించకపోవడం, కనీస మద్దతు ధర అందించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కౌలు రైతులు బహుముఖ దోపిడీకి గురవుతున్నారు. రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉంటే, వారిలో దాదాపు 25 లక్షల మంది కౌలు రైతులే. అంటే వ్యవసాయ ఉత్పత్తిలో అత్యంత కీలకమైన వర్గం వీరే. అయినప్పటికీ, అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తిస్తామని హామీ ఇచ్చి కూడా ఆచరణలో విఫలమైంది. తెలంగాణ ఏర్పడిన 2014లో ఒక్క కౌలు రైతుకూ గుర్తింపు కార్డు ఇవ్వలేదు. 2015లో జీవో నెం. 282 ద్వారా కౌలు రైతులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించినా, కేవలం 43,500 మందికి మాత్రమే గుర్తింపు కార్డులు జారీ చేశారు. వారిలో కూడా సుమారు 8 వేల మందికి మాత్రమే రూ.26 కోట్ల పంట రుణాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కౌలు రైతుల గుర్తింపుపై ఎలాంటి పురోగతి లేదు.'బంగారు తెలంగాణ', 'ప్రజా పాలన' అంటూ గొప్పలు చెప్పుకునే పాలకులు కౌలు రైతులను గుర్తించకుండా వ్యవసాయాభివృద్ధి ఎలా సాధ్యమో సమాధానం చెప్పాలి. సన్న, చిన్న, కౌలు రైతులను ఆదుకోకుండా రైతుల ఆత్మహత్యలను ఎలా అరికడతారు? స్వాతంత్ర్యం అనంతరం కౌలుదారుల హక్కుల పరిరక్షణ కోసం 1950లో రక్షిత కౌలుదారుల చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే భూస్వాముల వ్యతిరేకత, అధికార వ్యవస్థలో వారి ప్రభావం కారణంగా ఆ చట్టం సమర్థంగా అమలు కాలేదు. దీంతో కౌలుదారుల పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంది.ఈ నేపథ్యంలో 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ల్యాండ్ లైసెన్స్ కల్టివేటర్స్ యాక్ట్--2011ను తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం కౌలు రైతులకు లోన్ ఎలిజిబిలిటీ కార్డులు (ాజుజ) జారీ చేసి నాలుగు ప్రధాన ప్రయోజనాలు కల్పించాల్సి ఉంది. అవి---పంట రుణాలు, పంట బీమా, పంట నష్టపరిహారం, సబ్సిడీలు మరియు ఇతర రాయితీలు. ఇందుకోసం రెవెన్యూ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించి, ఫీల్డ్ విచారణ అనంతరం గుర్తింపు కార్డులు జారీ చేయాల్సి ఉంటుంది.2012లో ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 6.85 లక్షల మంది కౌలు రైతులు దరఖాస్తు చేయగా, ఐదు లక్షల మందికి గుర్తింపు కార్డులు ఇచ్చి రూ.390 కోట్ల పంట రుణాలు అందించారు. 2013లో 4.80 లక్షల మంది దరఖాస్తు చేయగా, 3.90 లక్షల మందికి గుర్తింపు కార్డులు జారీ చేసి, వారిలో 2.30 లక్షల మందికి పునరుద్ధరణ (రెన్యూవల్) చేశారు. మొత్తం రూ.133 కోట్ల పంట రుణాలు అందించారు.చట్టం ప్రకారం ప్రతి ఏడాది మే నెలలో, ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు గ్రామసభలు నిర్వహించి కౌలు రైతులను గుర్తించాలి. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఈ ప్రక్రియ ఎక్కడా అమలు కావడం లేదు. భూ యజమాని అనుమతి అవసరం లేదని చట్టం స్పష్టంగా చెబుతున్నప్పటికీ, రెవెన్యూ అధికారులు భూ యజమానుల అభ్యంతరాలను సాకుగా చూపుతూ దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కౌలు రైతుల విషయంలో నిరాశాజనక వైఖరినే అవలంబిస్తోంది. ఎన్నికల సమయంలో కౌలు రైతులను గుర్తించి ఆదుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడం లేదు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు వర్తించకపోవడం అత్యంత విచారకరం.ఒకవైపు ఉత్పత్తి ఖర్చులు పెరగడం, మరోవైపు కౌలు రేట్లు అధికమవడం, ప్రకృతి వైపరీత్యాలు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయడం వంటి కారణాలతో కౌలు రైతులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. పంట పండించినా వచ్చిన ఆదాయం వడ్డీలకే సరిపోని పరిస్థితి నెలకొంది. దీంతో అనేక మంది అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.సమాజ శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే కౌలు రైతులు నేడు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వ గుర్తింపు కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను అధికారికంగా గుర్తించి, వారికి పంట రుణాలు, బీమా, నష్టపరిహారం, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం అత్యవసరం. అదే వ్యవసాయ రంగానికి, రైతు కుటుంబాలకు, రాష్ట్రాభివృద్ధికి నిజమైన న్యాయం చేసినట్లవుతుంది.

సెల్:8500313310,9381375276



# శ్రీ రంగ నాయక స్వామి దేవాలయంలో

## అమావాస్య సందర్భంగా వైభవంగా మహా చండీయాగం, మహా అన్న ప్రసాద వితరణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర నిజ జ్యేష్ఠ అమావాస్య, మంగళవారం రోజున ఉదయం 8:10 ని.లకు. మహా చండీయాగం కాశిబుగ్గలో కాకతీయులు నిర్మించినటువంటి ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు మంత్రోచ్చరణములతో దేవాలయ చైర్మన్ గోసికొండ శకుంతల సుధాకర్, ధర్మకర్తలు నీలం అరుణ శ్రీనివాస్, పల్లకొండ రాజమణి రమేష్, పిట్టల కొటేశ్వర్, మేడికుర్తి లోకేష్ , ఆలయ జూ చీ. వెంకట్రావు , ఆధ్వర్యంలో మహా చండీ హోమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ ఆలయ చైర్మన్ దాసరి రాజేష్, ధర్మకర్త కుడికాల కోటేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కిరెడ్డి పూర్ణిందర్ రెడ్డి, దేవాలయ మాజీ కో-కన్వీనర్ ఆకేన వెంకటేశ్వర్లు చండీ హోమంలో పాల్గొన్న దంపతులు స్వర్గం కవిత దశరథం, క్యాతం రవీందర్, మహేష్, సతీష్, రాజ్ కుమార్ దంపతులు భక్తులు మహా చండీ యాగంలో పాల్గొన్నారు.





# ప్రభుత్వ భవనాలపై పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న హెచ్చరిక.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ ఆస్తులు, విద్యుత్, టెలిఫోన్ స్థంభాలు, సెంట్రల్ మీడియన్లు, రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ నిర్మాణాలపై అనధికారికంగా పోస్టర్లు అతికించడం, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడం, గోడలపై రాతలు రాయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న పేర్కొన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కమిషనర్ మాట్లాడుతూ, నగర సౌందర్యాన్ని దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 66 డివిజన్లలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ భవనాలు, విద్యుత్, టెలిఫోన్ స్థంభాలు, సెంట్రల్ మీడియన్లు, రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ ఆస్తులపై పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, గోడలపై రాతలు రాయడం పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. ఇప్పటికే అనధికారికంగా ఏర్పాటు చేసిన పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లను జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక డ్రైవ్ ద్వారా తొలగిస్తున్నట్లు తెలిపారు. ఇకపై అనుమతి లేకుండా ఇటువంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులు, విద్యా సంస్థలు, రాజకీయ పార్టీలు, వ్యాపార సంస్థలు, నిర్వాహకులపై మున్సిపల్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రకటనలు, ప్రచార బోర్డులు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయదలచిన వారు తప్పనిసరిగా టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి ముందస్తు అనుమతులు పొందిన అనంతరం, నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత ప్రదేశాల్లో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. నగర సుందరీకరణ, పరిశుభ్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు జీడబ్ల్యూఎంసీ నిబంధనలను పాటిస్తూ నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ టి. వెంకన్న విజ్ఞప్తి చేశారు.



# ప్రజలకు సత్వర న్యాయం అందేలా కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలిపారు మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో స్థానిక కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కళాశాల సమావేశ ప్రాంగణంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో పెండింగ్‌లో వున్న వివిధ రకాల నేరాలు, వాటి దర్యాప్తు పురోగతి, కేసుల ఛేదన, పెండింగ్ కేసుల స్థితి, శాంతిభద్రతల పరిస్థితి, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలపై పోలీస్ కమిషనర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, కేసుల్లో నిందితుల అరెస్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని, చోరీ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సొత్తును చట్టపరమైన ప్రక్రియ అనంతరం బాధితులకు త్వరగా అందించే చర్యలు చేపట్టాలని. అలాగే మాదక ద్రవ్యాల నియంత్రయణలో భాగంగా పాఠశాలల పరిసరాల్లో గుట్కా, సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నుంచి అందే ప్రతి పిటిషన్‌ను తప్పనిసరిగా నమోదు చేసి, వెంటనే విచారణ అధికారిని నియమించి నిర్ణీత గడువులో నాణ్యమైన విచారణ పూర్తి చేయాలని తెలిపారు. డయల్ 100 ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు సకాలంలో సేవలు అందించాలని సూచించారు. అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ఎఫెక్టివ్ పోలీసింగ్ అమలు చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. భూ వివాదాలకు సంబంధించిన కేసుల్లో లిస్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎసఓపీ)లిను ఖచ్చితంగా పాటిస్తూ చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి, అవసరమైన చోట రౌడీ షీట్లు తెరవాలని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ చోరీకి గురైన, పోగొట్టుకున్న సుమారు 50 లక్షల రూపాయల విలువ గల 352 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రార్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి స్వాధీనం చేసుకొని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపిఎస్ చేతుల మీదుగా బాధితులకు సెల్ ఫోన్లను అందజేశారు. ఎవరైనా సెల్ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. బాధితుల సెల్ ఫోన్లను గుర్తించడంలో ప్రతిభ కనబరిచిన ఐటీ సెల్ బృందాన్ని పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో డిసిపిలు అకింత్ కుమార్, ధారా కవిత, రాజమహేంద్రనాయక్, కిషోర్ సింగ్, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ అధికారులు (ఎస్‌హెచ్‌వోలు), ప్రత్యేక విభాగాల అధికారులు కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.





# పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమమే జీడబ్ల్యూఎంసీ ధ్యేయం

### నమస్తే దినోత్సవం సందర్భంగా. సఫాయి మిత్రలకు పీపీఈ కిట్లు, ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేసిన. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "నమస్తే దినోత్సవం" సందర్భంగా మంగళవారం జీడబ్ల్యూఎంసీ కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై నగర పారిశుద్ధ్య నిర్వహణలో విశేష సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సఫాయి మిత్రలను అభినందించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు, సఫాయి మిత్రలకు విధుల నిర్వహణలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల (ప్రాజు) వినియోగం, వ్యర్థాల సురక్షిత నిర్వహణ, ఆరోగ్య పరిరక్షణ, ప్రమాదాల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అధికారులు వివరించారు. అనంతరం కమిషనర్ టి. వెంకన్న 60 మంది సఫాయి మిత్రలకు పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్ (ప్రాజు) కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో భద్రతా గ్లౌజులు, మాస్కులు, రిఫ్లెక్టివ్ జాకెట్లు, గమ్‌బూట్లు తదితర రక్షణ పరికరాలు ఉన్నాయి. విధుల నిర్వహణ సమయంలో ప్రతి పారిశుద్ధ్య కార్మికుడు ఈ రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని కమిషనర్ సూచించారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక 'ఆయుష్మాన్ భారత్' పథకం కింద అర్హులైన సఫాయి మిత్రలకు ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్డుల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలను పొందే అవకాశం కల్పించబడుతుందని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ, నగర పరిశుభ్రతను పరిరక్షించడంలో పారిశుద్ధ్య కార్మికులు, సఫాయి మిత్రల పాత్ర అత్యంత కీలకమైందని కొనియాడారు. వారి శ్రమతోనే నగరం పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంటుందని పేర్కొన్నారు. వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి జీడబ్ల్యూఎంసీ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విధుల నిర్వహణలో భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వ్యక్తిగత రక్షణ పరికరాలను ఎల్లప్పుడూ వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ప్రజారోగ్య విభాగ అధికారులు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పారిశుద్ధ్య కార్మికులు, సఫాయి మిత్రలు పాల్గొన్నారు.




# హైదర్ నగర్ స్కూల్ నిర్మాణంలో ఉన్న సందర్భంగా ఇనుప మెట్లను అందచేసిన ఎండి కలీం

హైదర్ నగర్ నీలగిరి వార్త

2002 ఎన్నికల్లో ఓటు వేసిన ఓటర్లం దరూ 2026 ప్రకారంగా అప్పటి నెంబర్లు మార్పులు చేర్పు లను చేస్తూ ఎన్నికల అధికారులు సూచించిన సూచనలతో రాష్ట్ర మంతటా జరుగుతున్న సర్ కార్యక్రమంలో భాగంగా హైదర్ నగర్ లో బిఎల్ఓ లు స్కూల్ బిల్డింగ్ లో కూర్చోవడం జరిగింది. ఇక్కడికి వస్తున్న పాత ఓటర్లలతో పాటు కొత్తవారు కూడా సర్ ఫారాలను నింపించే పద్ధతులు కొంత మంది బిఎల్ ఓ లకు అవగాహన లేకపోవడం ఓటర్లకు జరుగుతున్న అసౌకర్యాల ను సరిదిద్దే వారు లేకపోవడంతో వారికి ఓటు రాకపోవడం ఇబ్బందిగా మారకూడదన్న విషయమై తన వద్ద ఉన్న కొంత మంది యువకు లను సైతం బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎండి కలీం ఏర్పాటు చేయడం జరిగింది. కాగా సోమవారం రోజు ఆల్విన్ కాలనీ డిప్యూటీ కమిష నర్ చాముండేశ్వరి మేడంతో ఈ విషయాన్ని ప్రస్తావించగా,తన సిబ్బంది సైతం పంపుతు న్నానని తెలిపిందని తెలియజేశారు. ఏదే మైనాప్పటికీ ఓటర్ల హైదర్ నగర్ ప్రభుత్వ పాఠశాల నిర్మాణ దశలో ఉండడం తో బిఎల్ఓల దగ్గరరావాలంటే స్కూల్ బేస్మెంట్ ఎత్తుగా ఉండడంతో ఎక్కలేక దిగలేక ఇబ్బందులు పడుతున్న వారి కోసం రూ.12 వేలకు పైచిలుకు తన సొంత ఖర్చులతో ఇనుప మెట్లు నిర్మించి ఇచ్చానని తెలి పారు. దీంతో వచ్చే పోయేవారు చక్కగా దిగడం ఎక్కడం చేస్తుండడం ఆయన ఎంతో సంతోషించడం తోపాటు వచ్చిన అధికారులుసై తం ఎండి కలీమ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామ్ నరేష్ నగర్ కాలనీ అధ్యక్షులు నక్క శ్రీనివాస్,న్యాయవాదులు (బీఆర్ఎస్)నా యకులు సిందం శ్రీకాంత్, ఎంఏ ఖదీర్, వెంకటేష్ యాదవ్,జమీ రుద్దీన్,ఆశు,బాబు జాకీర్ దస్తగీర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర మిల్లర్ రాష్ట్ర అధ్యక్షుడి తీసుకునే అనాలోచిత నిర్ణయాలపై

### వరంగల్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశంలో కీలక నిర్ణయాలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం తీసుకునే అనాలోచిత నిర్ణయాల వలన జరిగే పరిణామాలను అధ్యక్షుడు గూనెల రవీందర్ ఆధ్వర్యంలో వరంగల్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశ తీర్మానాలు

1.తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షుని నాయకత్వంపై సంపూర్ణ అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ, రాష్ట్ర సంఘం సభ్యత్వం నుండి వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తక్షణమే వైదొలగాలని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు.

2 . రాష్ట్ర రైస్ మిల్లర్స్ ప్రయోజనాలను పరిరక్షించడంలో విఫలమైన రాష్ట్ర నాయకత్వాన్ని ఖండిస్తూ, రాష్ట్ర సంఘంతో అన్ని అనుబంధాలను తెంచుకోవాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. 3 .మిల్లర్ల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించిన రాష్ట్ర నాయకత్వంపై అవిశ్వాసం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నుండి మా జిల్లా సంఘం వైదొలుగుతున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించబడింది. 4 . రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రస్తుత నాయకత్వాన్ని తిరస్కరిస్తూ, మిల్లర్ల హక్కుల పరిరక్షణ కోసం స్వతంత్రంగా ముందుకు సాగాలని ఈ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. 5. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మంగళవారం కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ, సిబ్బంది రోల్‌కాల్‌ను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ అధికారులు, సిబ్బందితో సమావేశమై శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పురోగతి మరియు ప్రజలకు అందుతున్న సేవలపై సుదీర్ఘ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించే ప్రతి బాధితుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించి, ప్రజలకు పోలీస్ శాఖపై మరింత విశ్వాసం కలిగేలా ప్రతి అధికారి బాధ్యతగా మరియు జవాబుదారీతనంతో సేవలు అందించాలని స్పష్టం చేశారు. స్టేషన్‌లో నమోదైన ప్రతి కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని, నాణ్యమైన దర్యాప్తు ప్రమాణాలను పాటిస్తూ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ ప్రాపర్టీ భద్రతపై ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. స్వాధీనం చేసుకున్న ఆస్తులను చట్టపరమైన నిబంధనల ప్రకారం భద్రపరచాలని, వాటి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రి సమయాల్లో పటిష్టమైన వాహన తనిఖీలు మరియు గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్పీ చెప్పారు. ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టులు, లాటరీ మోసాలు, ఫేక్ లింకులు మరియు ఓటీపీ మోసాల పట్ల గ్రామాలు, విద్యాసంస్థలు, ప్రధాన కూడళ్లలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా, అత్యవసర సమయాల్లో డయల్-100 ద్వారా వచ్చే పిలుపులకు అత్యంత వేగంగా స్పందించి, సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు తక్షణ సహాయం అందించి భరోసా కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇదే క్రమంలో కామారెడ్డి పట్టణ ట్రాఫిక్ నిర్వహణపై ఎస్పీ ప్రత్యేక సమీక్ష జరిపారు. ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేసేలా సమర్థవంతమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, టౌన్ ఎస్ఐలు , ట్రాఫిక్ ఎస్ఐ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజా భవన్ లో షెడ్యూలు కులాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో భారత షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అమలవుతున్న షెడ్యూల్డ్ కులాల సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, గృహ నిర్మాణం, ఆర్థిక సాధికారత, సామాజిక న్యాయం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల అమలు, పురోగతి, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై అధికారులు వివరించారు. సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎస్సీ వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం మరింత కట్టుబడి పనిచేస్తుందని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.








# కామారెడ్డిలో విద్యార్థి సంఘాల నాయకుల ముందస్తు అరెస్టు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, వామపక్ష విద్యార్థి సంఘాలు 'చలో సచివాలయం' కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ఆందోళన కార్యక్రమాలను అడ్డుకునేందుకు కామారెడ్డి జిల్లా పోలీసులు ముందుగానే అప్రమత్తమయ్యారు. మొన్న రాత్రి మరియు మంగళవారం ఉదయం కామారెడ్డి జిల్లాకు చెందిన పలువురు విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ (సాంఖ్యాకీ) జిల్లా కన్వీనర్ పి. శివప్రసాద్, ఏఐవైఎఫ్ (సాంఖ్యాకీ) నాయకులు ఎం. ప్రవీణ్, మరియు ఇతర వామపక్ష ప్రజా సంఘాల నాయకులు ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం స్పందించి పెండింగ్ స్కాలర్‌షిప్పులను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అణచివేస్తోందని అరెస్టు అయిన నాయకులు ఆరోపించారు. కామారెడ్డి పోలీసులు వీరిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.




## రహదారి ప్రమాదాల నివారణకు జిల్లాలో బ్లాక్ స్పాట్లపై విస్తృత తనిఖీలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రగుడు చౌరస్తాలో రోడ్డు భద్రతా చర్యలపై ప్రత్యేక సమీక్ష: డీటీఓ శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా రోడ్డు భద్రతా కమిటీ విస్తృత స్థాయిలో బ్లాక్ స్పాట్లను గుర్తించి క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో అత్యంత ప్రమాదకరంగా గుర్తించిన రగుడు చౌరస్తాను కమిటీ సభ్యులు మంగళవారం సందర్శించి రోడ్డు భద్రతా పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రగుడు చౌరస్తా కరీంనగర్, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, కలెక్టరేట్ ప్రాంతాల నుంచి వచ్చే సుమారు పది రహదారులు కలిసే ప్రధాన కూడలి కావడంతో వాహనదారులు తరచూ అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు రోడ్డు మార్కింగ్స్, రంబుల్ స్ట్రిప్స్, రోడ్డు స్టడ్స్, క్రాష్ బారియర్స్, సైనేజ్ బోర్డులు వంటి రోడ్డు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలను వేగంగా అమలు చేయడమే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్ల డివిజన్ పరిధిలో ఎల్లారెడ్డిపేట నుంచి తంగళ్లపల్లి, నేరేళ్ల, ఇల్లంతకుంట వరకు ఉన్న అన్ని బ్లాక్ స్పాట్లను కమిటీ పరిశీలిస్తోందని తెలిపారు. అలాగే బుధవారం వేములవాడ డివిజన్ పరిధిలోని బ్లాక్ స్పాట్లను కూడా సందర్శించి పరిస్థితులను సమీక్షించనున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో రోడ్లు--భవనాల శాఖ డిప్యూటీ ఇంజనీర్ (ఆర్ అండ్ బీ) శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ ఖాదిర్ పాషా, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, ఆర్టీఏ సభ్యుడు సంగెతం శ్రీనాథ్‌తో పాటు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.





## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రెండో రోజు సీతా (SITA) శిక్షణ కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దేవాలయ సంస్కృతి, ఆగమ శాస్త్రం, దేవాదాయ శాఖ నియమ నిబంధనలపై అవగాహన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ (సీత) నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమం రెండో రోజు మంగళవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఉదయం జరిగిన మొదటి సెషన్‌లో "దేవాలయ సంస్కృతి -- ఆగమ శాస్త్రం అంశంపై సీతా డైరెక్టర్ డా. చిలకపాటి విజయ రాఘవాచార్యులు, శ్రీ ఎం.వి. రామారావు శాస్త్రీయంగా వివరించారు. ఆలయ నిర్వహణలో ఆగమ శాస్త్రాలకు ఉన్న ప్రాధాన్యత, నిత్యారాధనలు, ఉత్సవాల నిర్వహణ, ఆలయ పవిత్రత, సంప్రదాయ పరిరక్షణ వంటి అంశాలను వివరించారు. మధ్యాహ్నం జరిగిన రెండో సెషన్‌లో "పూజా విధానంలో లోపాలు -- గరుడ పురాణం అంశంపై ప్రసంగించారు. పూజా విధానాల్లో జరిగే పొరపాట్లు, వాటి వల్ల కలిగే దోషాలు, వాటి నివారణ, అర్చకులు తప్పనిసరిగా పాటించాల్సిన శాస్త్రోక్త విధానాల గురించి వివరించారు. శిక్షణలో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమాలు, నిబంధనలు, ఆలయ పరిపాలనా విధానం, ఉద్యోగుల విధులు--బాధ్యతలు, ఆలయ ఆస్తుల సంరక్షణ, భక్తులకు పారదర్శక సేవలందించడం, ఆలయ ఆదాయ వ్యయాల నిర్వహణ, విరాళాల వినియోగం, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు, క్రమశిక్షణ, సమయపాలన, సేవాభావం, దేవాలయ సంప్రదాయాల పరిరక్షణ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణలో అధికారులు మాట్లాడుతూ, ఆలయ సేవ అనేది ఉద్యోగం మాత్రమే కాకుండా దైవసేవ అని, ప్రతి ఉద్యోగి భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించి, దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలను పాటిస్తూ ఆలయ ప్రతిష్ఠను మరింత పెంపొందించే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఆలయ అర్చకులు, వేద పండితులు, ఉద్యోగుల్లో పరిపాలనా నైపుణ్యం, ఆధ్యాత్మిక అవగాహన, సేవా దృక్పథం మరింత పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.










## పలువురు మంత్రులను కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని, మైనార్టీ సంక్షేమ మరియు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి అజారుద్దీన్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో ఆరోగ్య సేవల బలోపేతం, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాల కల్పన, అభివృద్ధి పనుల వేగవంతం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల సమర్థ అమలు వంటి అంశాలను మంత్రుల దృష్టికి విప్ తీసుకెళ్లారు..







## డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించిన డీఎంహెచ్ఓ డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చంద్రంపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఒ ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నివాస ప్రాంతాలు, నీటి నిల్వలు, కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్లు, దోమలు వృద్ధి చెందే అవకాశమున్న ప్రదేశాలను పరిశీలించి, దోమల నివారణ చర్యలు సక్రమంగా అమలు చేయాలని సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బంది కి సూచనలు చేశారు. గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం, శుక్రవారం వారానికి రెండు రోజులు తప్పనిసరిగా డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి పాత్రలను శుభ్రపరచి మూతపెట్టాలని, కూలర్లలోని నీటిని తరచూ మార్చాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు లేదా ఇతర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతోనే దోమల నివారణ చర్యలు విజయవంతమవుతాయని డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎమ్ఎల్ హెచ్పి డాక్టర్ స్రవంతి మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు





# ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా పనిచేయాలి

## సర్ (SIR)కార్యక్రమంపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పోలింగ్ బూత్ ఏజెంట్లకు, సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలంలోని గంభీర్పూర్, తాండ్రియాల్, కలికోట, ఇప్పపల్లి, అంబరిపేట, తూర్తి గ్రామాలలో గల పోలింగ్ బూత్ ఏజెంట్లకు సభ్యులకు మంగళవారం సర్ కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ చల్మెడ లక్ష్మీనరసింహారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని, సర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండి అర్హులందరికీ ఓటు కల్పించేలా బూత్ లెవల్ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. సమావేశంలో మండల సీనియర్ నాయకులు, మండల సర్పంచులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# రామారెడ్డి శ్రీ కాలభైరవ స్వామిని ప్రత్యేకంగా దర్శించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ కాలభైరవ స్వామి దేవాలయాన్ని (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని శ్రీ కాలభైరవ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి మరింత శక్తి, సంకల్పం ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు,పంపరి లక్ష్మణ్,సబ్బాని హరికృష్ణ,డిసిసి జనరల్ సెక్రెటరీ, జూలూరు సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్,రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్,తాటి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్,చాట్ల వంశీ,పిడుగు సాయిబాబా, చింతల రవేందర్ గౌడ్, సేవాదళ్ యూత్ అధ్యక్షులు నర్సల్లా మహేష్, యూత్ నాయకులు,బండారి శ్రీకాంత్, మెహర్ బాబా గౌడ్, గంగారం, అరుణ్, రాహుల్ ఆకాష్, రమేష్,ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డా,, బి. ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత క్యాదాసిప్రభాకర్

నీలగిరివార్త కరీంనగర్ ప్రతినిధి

ఈ రోజు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కళా క్షేత్రం లో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డా,, తాటిపల్లి రాజయ్య చేతులమీదుగా డా, బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకోవడం జరిగింది,ఈ యొక్క కార్యక్రమం లో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ గజ్జల ఆనంద రావు,రాష్ట్ర సీనియర్ నాయకులు కల్లేపల్లి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మానాలా నారాయణ జిల్లా ఉపాధ్యక్షుడు తప్పట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# మా రక్తం తీసుకో

## రైతన్నకు సాగునీరు ఇవ్వు సీఎం రేవంత్ రెడ్డి.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు డిమాండ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కండ్ల ముందే రైతన్న పంట ఎండిపోతుంది...రైతుల కోసం రక్తం ఇవ్వడమే కాదు..దారపోయడానికైనా సిద్ధం.పంట పండించడానికి రైతు చెమట ఒడ్చి రక్త మాంసాన్ని కరిగిస్తాడన్న విషయం కనీసం తెలుసా...!రియల్ ఎస్టేట్ బ్రోకర్ కు రైతుల కష్టసుఖాలు ఏమీతెలుసనీ.. మండిపడిన చల్మెడ.కండ్ల ముందే ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఎండిపోతున్న సీఎం రేవంత్ రెడ్డి రైతన్నలకు నీళ్లు ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని.. అడిగితే మిమ్మల్ని కోసి మీ రక్తాన్ని పంటల మీదే చల్లితే పంటలు పండుతాయి అని రైతులను కించపరిచే విధంగా మాట్లాడడం సీఎం స్థాయికి సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు.




# అఖిల భారత పద్మశాలి సంఘం శాశ్వత సభ్యునిగా వెల్దండి సదానందం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి చేతుల మీదుగా వెల్దండి సదానందం అఖిల భారత పద్మశాలి సంఘం శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కందగట్ల స్వామి మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి సేవా భావంతో ముందుకు వచ్చే ప్రతి ఒక్కరూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. శాశ్వత సభ్యత్వం పొందిన వెల్దండి సదానందంకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పద్మశాలి సమాజ అభివృద్ధికి తన వంతు సేవలు అందిస్తారని ఆకాంక్షించారు.వెల్దండి సదానందం మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి శాశ్వత సభ్యత్వం కల్పించిన సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజ ఐక్యత, సంక్షేమం మరియు యువత అభివృద్ధి కోసం అఖిల భారత పద్మశాలి సంఘంతో కలిసి నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జిల్లా వ్యాప్తంగా కఠిన చర్యలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 46 మందిని గుర్తించి, వారిని సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం మొత్తం ?55,500 జరిమానా విధించింది. అదేవిధంగా 7 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, "మద్యం సేవించి వాహనం నడపడం వల్ల మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. మీ కుటుంబం కోసం... మీ ప్రాణం కోసం... మద్యం సేవించి వాహనం నడపవద్దు. రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ప్రయాణించండి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రతే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జిల్లా వ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా పోలీసు శాఖ హెచ్చరించింది.




# కలాన్ని నమ్ముకున్న జర్నలిస్టుకు కన్నీళ్లే మిగిలాయా?

## గజ్జెల శ్రీనివాస్ విషాదం.. క్షేత్రస్థాయి పాత్రికేయుల భద్రతపై ప్రశ్నలు

## వొడ్యాల వేణు సీనియర్ పాత్రికేయుడు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా భావించే జర్నలిజం నేడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవడం, అన్యాయంపై గొంతెత్తడం వంటి బాధ్యతలను మోస్తున్న పాత్రికేయుల జీవిత భద్రత మాత్రం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఒకప్పుడు సమాజంలో గౌరవం, విశ్వసనీయత పొందిన ఈ వృత్తి నేడు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ప్రజల కోసం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే క్షేత్రస్థాయి జర్నలిస్టులు అవసర సమయంలో ఒంటరిగా మిగిలిపోతున్న పరిస్థితులు ఆందోళన కలిగి స్తున్నా యి.రాజకీయ నాయకుల ఎదుగుదలలో, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం. ఒక నాయకుడి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కూడా మీడియానే. కానీ అదే జర్నలిస్టు కష్టాల్లో ఉన్నప్పుడు, అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు లేదా మరణించినప్పుడు అండగా నిలిచే వ్యవస్థ బలహీనంగా ఉండటం బాధాకరం.కేవలం రాజకీయ నాయకులే కాదు, మీడియా సంస్థల బాధ్యత కూడా ఈ సందర్భంలో చర్చకు వస్తోంది. క్షేత్రస్థాయిలో ఎండా వానా లెక్కచేయకుండా వార్తల కోసం తిరిగే జర్నలిస్టులకు అనేక సంస్థలు సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత, కుటుంబ భరోసా కల్పించలేకపోతున్నాయి. ఒక జర్నలిస్టు ఆకస్మికంగా మరణిస్తే అతని కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కనిపించకపోవడం వ్యవస్థలోని లోపాలను బయటపెడుతోంది. ఇలాంటి పరిస్థితులకు అద్దం పట్టే ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన పాత్రికేయుడు గజ్జెల శ్రీనివాస్మరణం.గత పదేళ్లుగా జర్నలిజం వృత్తిలో కొనసాగిన శ్రీనివాస్.. సామాన్య ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో తన వంతు పాత్ర పోషించారు. గ్రామీణ ప్రాంత ప్రజల కష్టాలు, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ఆయన ఆకస్మిక మరణం కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది.భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడితో ఉన్న ఆ కుటుంబం ఇప్పుడు భవిష్యత్తుపై ఆందోళనలో ఉంది. సమాజం కోసం పనిచేసిన ఒక జర్నలిస్టు కుటుంబం ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది.గజ్జెల శ్రీనివాస్ ఘటన ఒక్క కుటుంబానికి సంబంధించిన విషాదం మాత్రమే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది క్షేత్రస్థాయి జర్నలిస్టుల జీవిత భద్రతపై ఒక ప్రశ్న.జర్నలిస్టులను కేవలం వార్తలు అందించే వ్యక్తులుగా కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక భాగస్వాములుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు, మీడియా యాజమాన్యాలు, జర్నలిస్టు సంఘాలు కలిసి వారి కుటుంబాల భద్రతకు స్పష్టమైన విధానాలను రూపొందించాల్సిన సమయం ఆసన్నమైంది.అలాగే జర్నలిస్టులు కూడా వృత్తిపరమైన భేదాలను పక్కనపెట్టి, ఆపద



సమయంలో ఒకరికొకరు అండగా నిలవాల్సిన అవసరం ఉంది.గజ్జెల శ్రీనివాస్ కుటుంబానికి సానుభూతి మాత్రమే కాదు.. భవిష్యత్తుకు భరోసా అవసరం. ఒక జర్నలిస్టు కుటుంబం రేపటి రోజున అనాథగా మారకుండా ఉండేందుకు సమాజం, ప్రభుత్వం, మీడియా వ్యవస్థ కలిసి బాధ్యత తీసుకోవాలి.ఎందుకంటే... ప్రజల కోసం కలం పట్టే చేతులకు భద్రత లేకపోతే, ప్రజల గొంతుకను వినిపించే స్వరాలు క్రమంగా నిశ్శబ్దమయ్యే ప్రమాదం ఉంది.

# నారాయణ పాఠశాలలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపే లక్ష్యం

## ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు నారాయణ స్కూల్స్ ఎల్.పి. బ్రాంచ్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్కూల్ క్యాబినెట్ ఎన్నికలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఎన్నికలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.ఎన్నికల ప్రక్రియను నిజమైన ప్రజాస్వామ్య విధానాన్ని ప్రతిబింబించేలా నిర్వహించారు. పోటీ చేసిన అభ్యర్థులు తమ నాయకత్వ సామర్థ్యాలను విద్యార్థులకు వివరించగా, అనంతరం విద్యార్థులు క్రమశిక్షణతో ఓటు హక్కును వినియోగించుకుని తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఓటింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ప్రకటించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, "నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణానికి నాయకులు. వారిలో బాధ్యత, నాయకత్వ నైపుణ్యాలు, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను పెంపొందించడమే ఈ క్యాబినెట్ ఎన్నికల ప్రధాన ఉద్దేశం" అని పేర్కొంది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, పాఠ్యాంశాలతో పాటు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే కార్యక్రమాలకు నారాయణ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తాయని తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులు తమ బాధ్యతలను




సమర్థవంతంగా నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో విద్యార్థులు చూపిన క్రమశిక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తి అందరినీ ఆకట్టుకుంది.

# పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలి

**అనధికార నిర్మాణాలు, శిథిల భవనాలు, ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా, నాణ్యమైన సేవలు అందేలా అధికారులు పనిచేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న ఆదేశించారు. మంగళవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పట్టణ ప్రణాళికకు సంబంధించిన పలు కీలక అంశాలపై విభాగాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు దిశానిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా నగరంలో కొనసాగుతున్న అనధికార నిర్మాణాలు, శిథిలావస్థలో ఉన్న ప్రమాదకర భవనాలు, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల పరిష్కారం, టిడిఆర్‌ల జారీ, ప్రభుత్వ స్థలాలు, రహదారులపై ఆక్రమణల తొలగింపు, అనధికార హోర్డింగ్‌లు, పోస్టర్లు, ఫ్లెక్సీల తొలగింపు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలను గుర్తించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తూ చేపడుతున్న నిర్మాణాలు, సెల్లార్ దుర్వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిరంతర తనిఖీలు నిర్వహించి నిబంధనల అమలులో రాజీ లేకుండా వ్యవహరి ంచాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని శిథిలావస్థకు చేరిన ప్రమాదకర భవనాలను వెంటనే గుర్తించి, యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నివాసయోగ్యం కాని భవనాల్లో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి, అర్హులైన దరఖాస్తుదారులకు నిర్ణీత గడువులో పరిష్కారం అందించాలని సూచించారు. టిడిఆర్ జారీ ప్రక్రియను కూడా వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, రహదారులు, కాలువలు, ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణతో తొలగించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నగరాన్ని క్రమబద్ధంగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ పేర్కొన్నారు. నగర పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, మీడియన్లు, విద్యుత్, టెలిఫోన్ స్థంభాలు, రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ ఆస్తులపై అనధికారికంగా అతికిస్తున్న పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఎఫ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నగరాభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిబంధనల అమలులో రాజీ లేకుండా పనిచేస్తూ సుస్థిరమైన, ప్రణాళికాబద్ధమైన నగరాభివృద్ధికి కృషి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డీఎఫ్‌వో శంకర్ లింగం, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, ఏసీపీలు ఖలీల్, నస్రీన్ భాను, ప్రశాంత్, టీపీఎస్‌లు, టీపీబీఓలు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా ఆరోగ్యంతో ఆటలాడితే సహించేది లేదు

**కుల సంఘాల జేఏసీ హెచ్చరిక**

**డాక్టర్ డెప్యుటేషన్ వెంటనే రద్దు చేయాలి**

**బీసీ హాస్టల్‌ను యథావిధిగా కొనసాగించాలి**

**యామనపల్లి రహదారిపై జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో**

నీలగిరి వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గ్రామీణ ప్రాంత పేదల ఆరోగ్యంతో అదే విధంగా విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం, అధికారులు ఆటలాడుకుంటే చూస్తూ ఊరుకోబోమని కుల సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్ హెచ్చరి ంచారు. మహా ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) డాక్టర్ డెప్యుటేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, అలాగే మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో యామనపల్లి రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి, అధికారుల వైఖరికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్ మాట్లాడుతూ... అధికారుల అనాలోచిత నిర్ణయాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధుల వేళ.. డాక్టర్ లేకపోవడం దారుణం! మహా ముత్తారం మండలంలో అత్యధికంగా నిరుపేదలు, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలే నివసిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ఇలాంటి క్లిష్ట సమయంలో, ఇక్కడి పీహెచ్‌సీ డాక్టర్‌ను వేరే చోటుకు డెప్యుటేషన్‌పై పంపడం ఎంతవరకు న్యాయం? నిరుపేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకోలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. వెంటనే ఈ డెప్యుటేషన్ ఉత్తర్వులను రద్దు చేసి, సదరు డాక్టర్ మహా ముత్తారం ఆస్పత్రిలోనే యథావిధిగా విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలి. బీసీ హాస్టల్ తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి ఆరోగ్య రంగమే కాకుండా, విద్యారంగాన్ని కూడా ఇక్కడి అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని జేఏసీ నేతలు మండిపడ్డారు. మహా ముత్తారం మండల కేంద్రంలో ఎంతో కాలంగా నడుస్తున్న బీసీ హాస్టల్‌ను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పేద విద్యార్థుల చదువుకు ఆసరాగా నిలుస్తున్న ఈ హాస్టల్‌పై కక్షపూరితంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని, దానిని ఇక్కడే యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం! అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి మహా ముత్తారం ప్రజల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని కిరణ్ హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కుల ప్రజా సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ అజ్మీర పూల్ సింగ్ నాయక్. జిల్లా కో కన్వీనర్ రామగిరి రాజు. అయిత బాపు. మండల కో కన్వీనర్ లింగమల్ల సడవలరావు. నాయకులు సురేష్ కాసర్ల రాజకుమార్. బానోత్ రాజు నాయక్. పులియాల దుర్గేష్. జనగామ రాజయ్య. తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

నీలగిరి వార్త

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి, రెండో దశ మంజూరుకు లబ్ధి దారుల ఎంపికకు సర్వే నిర్వహణ, వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణం, విబిజీ రాంజీ ఉపాధిహామీ పథకం తదితర అంశాలపై గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ? మొదటి దశలో 4437 ఇళ్ళు మంజూరు చేశామని వాటిలో 712 మంది లబ్ధిదారులు ఇంకా పనులు ప్రారంభించలేదని, అట్టి లబ్దిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రెండో దశ ఇళ్ల మంజూరుకు గుర్తించిన 4073 లబ్ధిదారులలో 2760 సర్వే పూర్తి అయిందని మిగిలినవి సర్వే ప్రారంభించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూరేలా ఈ సర్వే అత్యంత పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. నిధుల వినియోగం, నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ పనుల ప్రగతిని పర్యవేక్షించాలని తెలిపారు. గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ఎప్పటికపుడు నిర్మాణ దశలను పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు. వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాలకు 3740 మందిని గుర్తించామని ఇప్పటి వరకు 591 మంజూరు చేసినట్లు తెలిపారు. మిగిలినవి వెంటనే చేపట్టేలా లబ్ధి దారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీకాంత్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అన్ని మండలాల ఎంపిడివోలు, గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏ ఏఈ లి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలి

నీలగిరి వార్త

మేడ్చల్ జిల్లా పోచారం 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గృహ కల్ప మరియు అన్నోజిగుడ అయ్యప్ప ఆలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు అనంతరం ఎస్ ఐ ఆర్ ఓటర్ అవగాహన కార్యక్రమాలు పరిశీలించారు ఈ సందర్భంగా పోచారం డివిజన్ అధ్యక్షులు కర్రె రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# ములుగు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ హైర్ వెహికల్స్ అసోసియేషన్

నీలగిరి వార్త

రాష్ట్రంలోని అద్దె వాహనాల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ హైర్ వెహికల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ములుగు జిల్లా కలెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశాంథ్యంలో నెలవారీ అద్దె చార్జీలను రూ.34 వేల నుంచి రూ.55 వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి నెల 5వ తేదీలోపు అద్దె బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని, ఈ మేరకు తమ వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైర్ వెహికల్స్ అసోసియేషన్ ప్రతినిధులు శరత్ కుమార్, రాజేశ్ కుమార్, భద్రయ్య, భీకారు, కక్కెర్ల నరేష్, సంతోష్, అనంతరావు, తదితరులు పాల్గొన్నారు.



# పారాక్వాట్ (గడ్డి మందు) నిషేధం దిశగా కేంద్రం తొలి అడుగు.

**పారాక్వాట్ నిషేధంపై కేంద్రం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారి.**

**హర్షం వ్యక్తం చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.**

**రైతుల ప్రాణాలు, భూసారం రక్షణకు కీలక నిర్ణయం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

దేశవ్యాప్తంగా పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు)ను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ముసాయిదా (డ్రాఫ్ట్) నోటిఫికేషన్ జారీ చేయడంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హర్షం వ్యక్తం చేశారు. రైతుల ప్రాణాలను కాపాడడంతో పాటు భూసారం, ప్రజారోగ్య పరిరక్షణకు ఈ నిర్ణయం కీలక మలుపుగా నిలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు. పారాక్వాట్ డైక్లోరైడ్ వల్ల వ్యవసాయ భూముల సారవంతత దెబ్బతినడమే కాకుండా, రైతులు వ్యవసాయ కార్మికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని డాక్టర్ కడియం కావ్య గత కొంతకాలంగా ప్రస్తావిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో గత పార్లమెంట్ సమావేశాల్లో మార్చి 27, 2026న లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తిన ఎంపీ, దేశవ్యాప్తంగా పారాక్వాట్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. "సాయిల్ హెల్త్ -- పబ్లిక్ హెల్త్" అనే నినాదంతో భూసారం పరిరక్షణ, ప్రజారోగ్య రక్షణ అంశాలపై నిరంతరం గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తికి స్పందిస్తూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పారాక్వాట్ వినియోగంపై నిషేధం విధించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలకు పరిమిత కాలం మాత్రమే నిషేధం విధించే అధికారం ఉండటంతో, దేశవ్యాప్తంగా శాశ్వత నిషేధం అవసరమని ఎంపీ కేంద్ర ప్రభుత్వ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ఈ క్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ మంత్రులను కలిసి వినతిపత్రాలు సమర్పించడంతో పాటు వివిధ రాష్ట్రాల ఎంపీల మద్దతును కూడగట్టి పారాక్వాట్‌పై దేశవ్యాప్తంగా నిషేధం విధించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ఆత్మహత్యలు, ప్రమాదవశాత్తు విషప్రయోగాల మరణాల్లో కూడా ఈ రసాయనం కీలక పాత్ర పోషిస్తోందని, దీనిపై తక్షణ చర్యలు అవసరమని ఎంపీ కోరారు. ఈ నేపథ్యంలో కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పారాక్వాట్ డైక్లోరైడ్‌పై దేశవ్యాప్తంగా నిషేధం విధిస్తూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేయడం సంతోషకరమని ఎంపీ తెలిపారు. ఈ నిర్ణయం ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్ దిగుమతి, తయారీ, విక్రయం, రవాణా, పంపిణీ, వినియోగంపై నిషేధం అమలు కానుంది. అయితే ఇది ప్రస్తుతం ముసాయిదా నోటిఫికేషన్ మాత్రమే కావడంతో, జూలై 13, 2026 నుంచి 30 రోజులపాటు అభ్యంతరాలు, సూచనలు స్వీకరించిన అనంతరం తుది నోటిఫికేషన్ జారీ కానుంది. పారాక్వాట్‌పై శాశ్వత నిషేధం త్వరలో అమల్లోకి రావాలని డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. ప్రపంచంలోని 70కి పైగా దేశాలు ఇప్పటికే పారాక్వాట్‌ను నిషేధించిన నేపథ్యంలో, భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల ఆరోగ్య రక్షణ, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు.



# బీసీ బిడ్డ ఈశ్వరమ్మ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కిడి శివచరణ్ రెడ్డి..

**వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి..**

**దొంతరవేన రమేష్ యాదవ్, డిమాండ్..**

నీలగిరి వార్త



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా నియమితులైన బీసీ బిడ్డ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉప సర్పంచుల ఫోరం జమ్మికుంట మండల అధ్యక్షులు దొంతరవేన రమేష్ యాదవ్, తీవ్రంగా ఖండించారు. బీసీ మహిళను అవమానించేలా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని, వెంటనే ఈశ్వరమ్మ యాదవ్ కి, యాదవ జాతికి, బీసీ సమాజానికి జక్కిడి శివ చరణ్ రెడ్డి, బహిరంగ క్షమాపణ చెప్పాలని రమేష్ యాదవ్, డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, అవసరమైతే జక్కిడి శివచరణ్ రెడ్డి, నివాసాన్ని ముట్టడించి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలనైనా సహించబోమని, బీసీ సమాజం ఐక్యంగా తగిన సమాధానం ఇస్తుందని ఉప సర్పంచ్ ల ఫోరం జమ్మికుంట మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ తెలిపారు..